The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండపత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

హైద్రాబాదు దక్కన్

Golconda Patrika. Hyderabad, Dn.

సంపుటము ౭ | శా. శ. ౧౮౫౪ అంగీరసనామ సం॥ ర ఆషాఢ శు॥ ౬ శనివారము 9-7-32 | సంచిక ౧౯

వి. జె. పటేలుగారు అయిర్లండు వెళ్లుట

అయిర్లండులో ఘనమగు స్వాగతము

పటేలుగారి జవాబు

లండను, జూలై ౪:—

౧౯౧౬ లో అయిర్లండు విప్లవ సైన్యముల కు సేనానాయకురాలుగా నుండిన మార్కెవిజ్ ప్రభ్వి శిలావిగ్రహమును నేడు డివాలెరాగారు బహిరంగ పరచిరి. ఆసభకు పెక్కువేలమంది వచ్చిరి. ఆసభలో డివాలెరాగారు ఆమెనుబాల ప్రశంసించిరి. ఆమె దేశముకొరకు తనకున్నతే పదవిని ధనమునుగూడ పరిత్యజించెను. అయిర్లండు "యువజనులకామె మార్గదర్శకురాలు" అని డివాలెరాగారు ఉపన్యసించు చుండగా పటేలుగారచటికి వచ్చిరి.

వి. జె. పటేలుగారు భారత స్వాతంత్ర్యము కొరకు పనిచేయుచున్న నాయకుడని డివాలెరాగారు సభలో తెలిపి సభవారికి పటేలుగారితో పరిచయమును కలుగజేసిరి. సభవారు గంభీర హర్షధ్వానములతో పటేలుగారికి స్వాగత మొసగిరి. మూమూర్లు వాద్యధ్వనులు చెలగినవి.

బ్రిటిషు సామ్రాజ్య వాదుల నమర్కాణుట లో అయిర్లండు దేశమును యిండియా దేశమును సమానస్థితిలోనే యున్నవని పటేలుగారు తెలిపిరి.

లానేసుసభ

ఫ్రాంసుకు తృప్తికరముగ నష్టపరిహార సమస్య పరిష్కారము కానిచో యంగు విధానము ప్రకారము వసూలుచేయుదుమని ఫ్రాంసు అంత్య సందేశము నంపుట

లానేను, జూలై ౫—

మక్డనాల్డుగారెంత మధ్యవర్తిగ ప్రయత్నించినను జర్మనీ అంగీకరించుట లేదు. ౧౩౦౦౦౦౦౦౦ పౌనులకంటె ఎక్కువ మొత్తము నీయజాలవని జర్మనీ తెలియజేసెను కాని ఇదికూడ కొన్నిరాజకీయ షరతులకు లోనై తెలియజేయబడెను. కాని ఫ్రాంసు ఈషరతుల నంగీకరించుటలేదు.

అసలు వ్యవహారము చెడనున్న సమయమున మరింత ప్రమాదకరముగ వ్యవహార మేర్పడుటకు లానేసులో నష్టపరిహార సమస్య ఫ్రాంసునకు తృప్తికరముగ పరిష్కారము కానిచో యంగు విధానము ప్రకారము నష్టపరిహారములను వసూలు చేయుదుమని హెరియాటుగారు రంస్యా సందేశము నంపిరి.

అలహాబాదు మునిసిపల్ సంఘాధ్యక్షునకు నోటీసు

మునిసిపల్ భవనమునుండి జాతీయపతాకల నన్నిటిని దించివేయవలెను.

మునిసిపల్ భవనములమీదినుండి జాతీయ పతాకలను, స్తంభములను దించివేయవలసినదని అలహాబాదు జిల్లా మేజస్ట్రేటు మునిసిపల్ బోర్డు అ

స్వామీశ్రద్ధానందగారి కుమార్తెకు ౬ నెలలు

కీ. శే. స్వామీ శ్రద్ధానందగారి కుమార్తెయగు శ్రీమతి వేదకుమారికి ఆరు నెలలు కఠిన శిక్ష విధింపబడెను.

ఇంకా యిద్దరు స్త్రీలకు యిట్టి శిక్షలే విధింపబడెను.

పికెటింగు చేసినందులకు ౪ గురు కాంగ్రెసు సైనికులు ౪ నెలలచొప్పున కఠినశిక్షలు విధింపబడిరి.

ధ్యక్షునకు ఉత్తరువులు చేసినట్లు తెలియుచున్నది.

కాంగ్రెసు ఉద్యమములో పాల్గొనరాదని గోండ దరిపై నోటీసులు జారిచేయబడినవి. కాంగ్రెసు కాలూను పనిజరుగుచున్నదని అను మానమున్న భవనమును ఖాళీచేయవలెననికూడ ఉత్తరువు జేయబడినది. క్రొత్త ఆర్డినెన్సుక్రింద ఈ ఉత్తరువులు జేయబడినట్లు చెప్పుచున్నారు.

ముద్రణాలయములు పని ఆపివేయుట

మీరోజా ముద్రణాలయము, అలహాబాదు ప్రింటింగు వర్క్సు నెలవరకు పని ఆపివేసినవి.

హోరుగారి ప్రకటనము

సహాకారవాదుల కర్తవ్యము

బొంబాయిలో కాంగ్రెసు కేబిలుసంఘసభ్యుల సమావేశము

కారిస్టరు గిరిగారిని టెలెల్ఫోనుగా తంతి ద్వారా ఆహ్వానించుట

గిరిగారి హితవు

బొంబాయి, జూలై ౧౧.

ఈనెల ౧౫ వ తేది శనివారమునాడు బొంబాయిలో కాంగ్రెసు కేబిలు సంఘసభ్యుల సభను జరుపుటకు నిశ్చయింపబడి అందరికిని ఆహ్వానములు పంపబడెను. పార్లమెంటులో హోరుగారు చేసిన ప్రకటనలో క్రొత్తపద్ధతిని గూర్చి ఆలోచించుటకే యీసభ యేర్పాటు చేయబడెను. ఈసభకు సర్ చిమనలాలు సెతల్వాడు అగ్రాసనులుగా నుందురు. డా॥ శ్రీనివాస శాస్త్రి, సర్ తేజ బహాదరు సప్రూ, సి. వై. చింతామణి, ప రంగస్వామయ్యంగారు, ఎం. ఆర్. జయకరు మోడీ, సర్ కావస్జీ జహాంగీరు, ఎన్. ఎం. జోషి, వి. వి. గిరిగార్లు మున్నగువారికి ఆహ్వానపత్రికలు పంపబడెను. హోరుగారి ప్రకటన పట్ల అసమ్మతిని తెలుపుటకుగాను కాంగ్రెసు కేబిలు సభ ప్రతినిధులిట్టిపని చేయవలెను. ... సహకారమును... మానవలెనా లేక మరియొక పద్ధతి నవలంబింపవలెనా!, అనువిషయమును గూర్చి యీసభలో ఆలోచింపబడును.

మహారాష్ట్ర రాజకీయసభ

బొంబాయిలో జరుగుట

---

౧౦ మంది అరెస్టగుట

మహారాష్ట్ర రాజకీయసభ బొంబాయిలో నొకచోట జరుగు ఘటకోపర్‌లో నేటిమధ్యాహ్నము ౨-౩౦ కు జరిగినట్లు తెలియుచున్నది. సభ జరుగుచుండగా ఆరునిమిషములు జరిగిన పిదప పోలీసులచ్చటికి వచ్చి అధ్యక్షునితో కలుపుకొని ౧౦ మందిని అరెస్టుచేసిరి.

ముగ్గురు పిక్కెటర్లకు ౬ నెలలు శిక్ష.

ఇప్పుడు బొంబాయి నగరములోని అమలులోనున్న క్రొత్త ఆర్డినెన్సుక్రింద మూల్‌జీ జేఠా మార్కెటులో తిరుగుచున్నందుకు అరెస్టుచేయబడిన ముగ్గురు కాంగ్రెసు పిక్కెటర్లు ... లాలు నవలకిషోర్, ... ౬ నెలల కఠినశిక్ష, ౧౦౦ రూపాయలు జరిమానాయు విధింపబడెను. ఒకవేళ వారు, వారిలో నెవరైనను జరిమానా చెల్లింపకపోయినచో ... ... తో కఠినశిక్ష విధింపబడెను.

ఇంగ్లాండు - ఐర్లెండు దేశముల వివాదము

పార్లమెంటు సభలో ఐర్లెండుపై పన్నుల తీర్మానము

ఆమోదింపబడుట

పార్లమెంటులో థామసుగారి ప్రకటన

మధ్యవర్తుల పరిష్కారము తేలువరకును ఈ మొత్తములు ప్రత్యేకముగా నుంచబడునని డివెలిరాగారు తెలుపుట

డివెలిరాగారి షరతులకు థామసుగారు సమ్మతింపకపోవుట

లండను కామన్సు సభలో అయిర్లండు పన్నులను గూర్చిన తీర్మానమామోదింపబడుట

థామసుగారు తీర్మానము నుపపాదించుట

లండను: జూలై ౫:—

పార్లమెంటు సభలో అయిర్లండు పన్నుల తీర్మానమునకు అనుకూలురు ౨౨౩ మంది ప్రతికూలురు ౫౧ మంది తీర్మానము ఆమోదింపబడెను.

థామసుగారి ప్రతిపాదనము

లండను. జూలై ౫:—

అయిర్లండు దేశమునుండి ఇంగ్లాండుకు వచ్చునట్టి సరకులపైని సెంటుకు ౧౦౦కి ౨౦ వంతుల [illegible] పన్నులను విధించుటకు కోరతగినవారికి అనుమతి నియ్యవలెనని తీర్మానమును నేడు పార్లమెంటు సభలో థామసుగారు నుపపాదించిరి. సమాధానమును కలిగించుటకు మేము చాలా ప్రయత్నము చేసితిమి. ఇంక ప్రయత్నములు ఐతే కోరతగిన వారు కూడ చేయవలెను. మేము చేసిన సూచనలు చాలా న్యాయమైనవని అయిర్లండువారిప్పటికైనను గ్రహింపవలెనని వారి మీద పన్నులను వేయుటకు నిశ్చయించితిమి. అవసరపడితే ఫలితము కలిగినను మేము [illegible] అని థామసుగారు నుడివిరి.

"అయిర్లండు / వారియొద్దనుండి వసూలైన మొత్తములను గూర్చి వివాదము పరిష్కరింపబడువరకును వానిని మొత్తములను ప్రత్యేకముగా నుంచబడును." అని శ్రీనివృదుగారు సభలో తెలిపిరి.

మీరీ వార్తయేమైనా తెలిపితిరని థామసుగారును సర్ ఆస్టిను ఛేంబర్లేనుగారును శ్రీనివృదుగారినిప్రశ్న అడిగిరి. "ఇది నిశ్చయముగాని నాకు ఏమైన తెలిసినతో నేను వివరింపజాలను." అని శ్రీనివృదుగారనిరి.

డివెలెరాగారి లేఖ

"శ్రీనివృదుగారు తెలిపిన వార్తను తీసుకొనుచు డివెలెరాగారు వ్రాసిన లేఖగూడ నాకిప్పుడు చేరినది. దీనివలన చిక్కులు తొలగినవి. ఇప్పుడైనను మధ్యవర్తి పరిష్కారమునకు ప్రభుత్వ దొరతనమువారు సమ్మతించెదరు. గాని సామ్రాజ్య న్యాయస్థానములవారికే పరిష్కరింపవలెను," అని థామసుగారు నుడివిరి.

అయిర్లండు నాయకులు

పార్లమెంటు సభకు వచ్చిరి

అయిర్లండు హైకమీషనరుగారును, అయిర్లండు లేబరు లీడరు వార్డుగారును నేడు పార్లమెంటు సభకు వచ్చిరి.

డివెలెరాగారి షరతులకు థామసుగారు

సమ్మతింపజాలకపోవుట

డివెలెరాగారు మరియొక లేఖనంపిరి. "మధ్యవర్తి పరిష్కారమునకు నేను అంగీకరించెదను గాని సామ్రాజ్య న్యాయస్థానముతోడి పరిష్కారమునకు నేను సమ్మతింపను. భూముల విషయమును గూర్చి మాత్రమే గాక అన్ని ఆర్థిక సమస్యలను గూడ మధ్యవర్తి పరిష్కారము జరుగవలెను" అని డివెలెరాగారు వ్రాసిరి.

ఆటవాలో సామ్రాజ్య సభవారు చేసిన తీర్మానము ప్రకారమే మేము డివాలెరాగారికి తెలిపితిమి ఆయనకు వారు సమ్మతింపకపోయిన మేము పన్నులను విధించుటకుంకాక X గత్యంతరము లేదని థామసుగారు తెలిపినప్పుడు ఆంట్రీగారును వార్డుగారును గూడ సభలోనే యుండిరి.

అయిర్లండు వర్తకులలో సంచలనము

అయిర్లండువారికే లొంగవలెను గాని ప్రతీకారము లొంగనని థామసుగారు స్పష్టముగా తెలిపిరి. డివెలెరాగారు తన అభిప్రాయమును మార్చుకొనరు. "ముఖ్యమైనను ఆర్థిక సమస్యలను నిర్ణయము ధూమిలమైనను చెల్లింపజాలము" అని డివెలెరాగారు తెలిపిరి. అందువలన ప్రతీకారముగా బ్రిటీషువారి పన్నులను విధించుట నిశ్చయము. పశువుల వ్యాపారములో యిదివరకే ధరలు తగ్గిపోయినవి. ఇప్పుడు పన్నులుగూడ వేసినచో యీ వ్యాపారము పూర్తిగా పడిపోవును అని పశువుల వర్తకులు తెలిపిరి. పశువుల వర్తకులును వ్యవసాయదారులును త్వరలో సభలను జరిపి తీవిదిసూచ్చి ఆలోచించెదరు.

బొంబాయి అల్లరుల

ఇస్లాంపుర మసీదుయొద్ద పోలీసు కాల్పులు.

౫ గురు హతులైరి ౧౪౦ మంది గాయపడిరి

బొంబాయి, జూలై ౯:—

ఈదినమందు హిందువులకు మహమ్మదీయులకు నడుమ సమరము జరుగకపోయినను పోటుపాటుగా సమ్మెగొనలు నుకత్తులతో పొడుచుట జరుగుచునేయున్నవి. పదిగంటలకే ఒక్కసారిగా మంది కత్తిపోట్లతో ఆసుపత్రికి తేబడిరి.

అల్లరిమూకకు క్రొత్త ఉత్సాహము లభించినట్లు తెలియుచున్నది. హిందూమహమ్మదీయులు కొందరు నగరపు మహమ్మదీయ వస్తీలమీద పోసిరట, అందువలన వారికి పరస్పరము కొంచెముకోపము వచ్చెను. పోలీసులకు కొంచెం తీవ్రముగా నున్నది.

నిన్నటిరోజున అల్లరికి గాను — ౫గురు హతులైరి. ౧౪౦ మంది గాయపడిరి.

గోల్పీఠముదగ్గర ఇస్లాంపుర మసీదుపై హిందువులు తీవ్రముగా రాళ్లురువ్వ నారంభించుటచే పోలీసులు తుపాకులు కాల్చవలసివచ్చెను. వారు మూడుసార్లు కాల్చగా, ౩ గురు హతులైరి. తొమ్మండుగురు గాయపడిరి.

షంకర్ శేట్లులో హిందువులు ఇద్దరు మహమ్మదీయులను వెన్నాడుచుండగా పోలీసులు కాల్చి ఒక్కని గాయపరచిరి.

ఇస్లాంపురం మసీదుయొద్ద పోలీసులతో సంఘర్షణ తీవ్రమైనది. మధ్యాహ్నము మూడుగంటలకు రాళ్ళురువ్వుట ప్రారంభమాయెను. దక్షిణమువైపునుండి, నల్లగా హిందువుల మూకలు వచ్చెను. వారు విభజించుటకు సాగిరి. ఆ భాగములోని హిందూపెద్దలను పిలిపించి సమాధాన ప్రయత్నమును చేయింపవలసినదిగా ప్రార్థించెను. అందువలనను ప్రయోజనము లేకపోయెను. అప్పుడు పోలీసులు మూడు సార్లు తుపాకులు కాల్చిరి. వానితో జనము చెదరిపోయెను.

అక్కడక్కడ కత్తిపోటులవలనను, కాల్పులవలనను, మధ్యాహ్నము నాల్గుగంటలకు ౯ గురు హతులైరి. ౯౭ మంది గాయపడిరి.

భూలేశ్వరములో మహమ్మదీయ మూక హిందువుని ఇవతలకు లాగి కత్తితో కొట్టెను. పోలీసులు వాని విరోధపక్షమునకు వచ్చి నష్టము లేకుండా రక్షించిరి.

క్రిస్టియను ఒకడు పోలీసు స్టేషనుపై మహమ్మదీయులు రాళ్ళురువ్విరి. కాని పోలీసులురాగానే పారిపోయిరి.

దేవాలయములు, మసీదులు

అల్లరులకు లక్ష్యమగుట

సాయంత్రమునాలుగుగంటలమీదట అల్లరి క్రొత్తరూపము దాల్చినది. ఒకచోట హిందువులు మసీదును తగుల పెట్టబోయిరి. మరొకచోట మహమ్మదీయులు దేవాలయమును తగులబెట్టబోయిరి. ఇంకొకచోట హిందువులొక మహమ్మదీయుని తలను పగలగొట్టిరి. అన్నిచోట్లను పోలీసులు తీసి నిర్వాహకులు వచ్చి యెట్టి నష్టము లేకుండా కాపాడిరి.

తీసికొనినప్పటి నుండి నిరీక్షణగ కటకముగా అమలులో యున్నందున కొంతకాలమ అణగియున్నది. అర్థరాత్రివరకు ఈ దినం ఇప్పటికి ౯ గురు హతులు. ౨౫ మంది క్షతగాత్రులు అందులో ౧౨ మందికి గుండు దెబ్బలు.

శాంతి ప్రయత్నములు

అల్లరుల ప్రారంభమునుండి

హతులైనవారి సంఖ్య ౨౧౧

గాయపడినవారు ౨౬౭౭ మంది

అల్లరులు మరల ప్రారంభమైన బుధవారము నుండి హతులైనవారిసంఖ్య ౪౦ గాయపడినవారు ౭౧౦ మంది. మొట్టమొదట సాంఘిక కలహములు ప్రారంభమైనప్పటినుండి హతులైనవారిసంఖ్య ౨౧౧ గాయపడినవారు ౨౬౭౭మంది.

సాయంకాలము యిద్దరు హిందువులును; యిద్దరు మహమ్మదీయులును హతులైనట్లు తెలియుచున్నది. పోలీసు, మిలిటరీ బందోబస్తు పూర్తిగానున్నది. తీవ్రముగా గాయపడినవారిని ౯ గురిని శరీరములను కమీషనరుగారు పరీక్షించిరి. జూలై ౨వ తేదీ రాత్రి ఒక మహమ్మదీయుడు తుపాకీ గుండ్లచే చనిపోయెను.

తమాషాలు

—:(०)—

(కొ. రామకృష్ణారావుగారు)

పేరు

అతివేగముగా మోటారు నడుపుచుండగా పోలీసు జవాను దానిని అపుజేయించి

డ్రైవరుతో:—నీపేరేమిటి చెప్పు.

డ్రైవరు: నాపేరు "శ్రీవాది భయంకరం వీర వేంకట అప్పల నరసింహము ముక్తేశ్వర వరలక్ష్మీ నారాయణ రంగనాయక రావు నాయుడుగారు."

పోలీసు జవాను: (పేరు వ్రాసుకొనలేక మెల్లగా నోటుబుక్కును జేబులో దూర్చుకొని) వెళ్ళు, యికముందెప్పుడుకూడా యింత వేగంగా కారును నడపకు.

—

కోపం

తల్లి: బాబూ! నీకు కోపం వచ్చినప్పుడు నూరు వరకు లెక్కించి అప్పుడు మాట్లాడమని నేను చెప్పలేదా?

పిల్లవాడు. చాలులేవమ్మా! నీమాటవిని నేనీరోజున మంచి దెబ్బలు తిన్నాను.

తల్లి: ఎవరుకొట్టారు, ఎందుచేత—బాబూ;

పిల్లవాడు: నాన్న వెంకటప్పన్నకి నాకూ వకమాట పట్టింపువచ్చి కోపంవచ్చింది. కోపంవచ్చి నప్పుడు యాభైవరకు మాత్రం లెక్కించి అప్పుడు మాట్లాడమని వాళ్ల అమ్మ చెప్పిందట. నీవు చెప్పినప్రకారం నేను నూరువరకు లెక్కించుతూ వుండగానే వాడు యాభై ముగించి నన్ను మూలిమీద బాగా కొట్టాడు.

—

వలలో చేప

ఒకరిభార్య. నేను కొన్నిరోజులనుంచీ పుట్టింట్లో వుంటే మావారు నాకోసం పడిసార్లు వచ్చారు. ఆఖరికి నేనులోపలనుంచి తీసుక చేపవలె దొరిగా వుంది.

స్నేహితురాలు: పాపం, ఏమిచేస్తాడు వలలో చిక్కుపడ్డాడు.

— —

జ్వరం

తండ్రి. డాక్టరుగారు వచ్చారు. నిన్ను పిలుస్తున్నారు వెళ్లు. వారికి నమస్కారం చెయ్యి.

పిల్లవాడు: నాన్నా! నేనిప్పుడు ఆడుకుంటున్నాను. ఆలనపల్లి యిప్పుడెల్లా ఆయనదగ్గరకు రావాలి నాన్నా! నాకు చాలా జ్వరం వచ్చింది అందుచేత రాలేకపోయినాను అని ఆయనతో చెప్పండి.

—

తెలివి

భర్త: ఏమే చూచావా, రంగడు నేను వ్రాసిన భావకవిత్వపు కాగితాలను ముక్కలు ముక్కలుగా చింపివేశాడు. నిష్కారణంగా మూడురోజులు కష్టించి వ్రాసిన గీతాలు పాడైపోయినవి.

భార్య: అబ్బా, వూరుకుందురూ, పిల్లవాళ్ళకి దృష్టి తగులుతుంది. తండ్రి వ్రాసిన కవిత్వాన్ని చదువుకొని అది బాగాలేదని గ్రహించి, చింపివేశాడనిన్ని, కుర్రాడు చాలా తెలివైనవాడనిన్నీ లోకులు అనుకుంటారు. రద్దిచేయకండీ.

—

తర్కశాస్త్రం

(ప్రొఫెసరుగారు తర్కశాస్త్రపు పాఠాలు చెపుతూ వుండగా;

విద్యార్థి: సర్! వకవేళ నేను మిమ్ముల "గాడిదా" అని తిట్టినట్లైతే తిట్టినట్లేనా?

ప్రొ: అవును.

విద్యార్థి; వకవేళ గాడిదను "ప్రొఫెసర్" అని అంటేనో?

ప్రొ: ఆలా అంటే యేమీ తప్పుకాదు.

విద్యార్థి. బాగుందండీ; సర్; దానికి ఆత్మగౌరవం లేదా? అది ప్రాణికోటిలో చేరింది కాదా?

—

కామన్సుసభలో ఐరిషు సుంకముల గూర్చి చర్చ

—

మాక్సుటనుగారు

ఒక్కభూమి మొత్తములను రాబట్టుకొనుటకేనా, లేక డివెలరాగారు ఇటీవల లేఖలో తెలిపిన ఇతర అసలు మొత్తములను రాబట్టుటకు గూడ ఈ సుంకములను విధించినారాయని మ్యాక్సుటనుగారడిగిరి.

ఒక్క భూమిమొత్తముల నిమిత్తమే విధించబడెనని థామసుగారు ప్రత్యుత్తరం బిచ్చిరి. ఇంతకంటె ఎక్కువ మొత్తమును ఎగబెట్టలేరని ఈ సుంకములను విధించకపోవుననిరి.

ఐరిషు ఆహారపదార్థములు బ్రిటనువారికే ఉపయోగపడుచున్న దనియు. కావున ఈ సుంకములను బ్రిటీషు ప్రభుత్వమువారు అమలుజరిపినచో బ్రిటీషు వినియోగదారులే కష్టపడెదరని మ్యాక్సుటనుగారనిరి. బ్రిటీషు పత్రము దాపటి ఋణములు తీర్చుటకు బ్రిటనులో కడు బీదలు బాధపడవలసి వచ్చుననిరి.

చర్చిలుగారు

ఆంగ్లో ఐరిషు ఒడంబడికను సంతకము చేసినవారిలో ఒకరగు చర్చిలుగారు ఈ తగాదా పరిష్కార సందర్భమున యుద్ధసమయమున ఉపయోగించెడి భాషను వాడుట విచారకర మనిరి. అనుకూలముగ పరిష్కారము కుదరనపుడు ప్రభుత్వము వారు శాంతియుతముగ ప్రయత్నములను జేయుచున్నారు. ఇంతకంటె వేరు సాధనము లేదు. మమ్ములను అమర్యాదగ జూచి అమర్యాదగ ప్రవర్తించిన దుకాణము దారుల దగ్గర మామూలుగ మేము కొనుచున్న అలవాటును కొంతకాలము మానుకొనెదమని చర్చిలుగారనిరి

డేవిడ్సనుగారు

ఐర్లండు చరిత్ర అంతయూ ఆంగ్ల రాజకీయ వేత్తల వాగ్దాన భంగములతో కూడుకొన్నది. స్వల్పమగు ఈ 3000000 పౌనులకంటె ఐర్లండు సుహృద్భావమే బ్రిటను కెంతయో విలువగనుండునని ఐరిషుసభ్యుడు డేవిడ్సనుగారు పలికిరి.

ఫుట్టుగారు

లిబరలు ప్రభుత్వమునకు పూర్తిగా సహాయమొనర్చి చేయూత నొసగిరని ఇజాకుఫుట్టుగారి పుత్రుడగు డింగిలుఫుట్టుగా రనిరి.

సవరణ

సర్ స్టాఫర్డు గిప్సుగారొక సవరణకు ప్రవేశపెట్టి దానివలన ఈ సుంకములను అమలు జరుపుటకు కొంతకాల మవ్యోలాగున చేసిరి. అనగా తక్షణము అమలు జరుపకుండ జేసిరి. బ్రిటనుపట్ల ఐర్లండుకున్న ఆర్థిక బాధ్యతను వారు నెరవేర్చినను నెరవేర్చకున్నను మధ్యవర్తి పరిష్కారము ఆపుచేయవలె ననిరి.

మధ్యవర్తి సంఘము

మధ్యవర్తి బహిష్కారమునకు ఫ్రీస్టేటుప్రభుత్వమువారు చెరియొక ఇద్దరు సభ్యులను నియమించ వలెననియు ఆవిచారణ సంఘాధ్యక్షుని సామ్రాజ్యసభవారు నియమించ వలెనని సూచింపగా విచారణసంఘములో నుండు సభ్యులు సామ్రాజ్యములోని వారే అయి యుండవలెనని థామసుగారు స్వీకరించిరి.

సవరణవీగిపోవుట-తీర్మానము ఆమోదింపబడుట

ఈ సవరణ వీగిపోయెను- 321 ప్రతికూలురుగను 48 గురు అనుకూలురుగ నుండిరి. అసలు తీర్మానము ఆమోదంపబడెను. 228 అనుకూలురుగ 31 మంది ప్రతికూలురుగ నుండిరి.

—

"ఖైదీలరోజు"న రైళ్ల నాపుట

—

కాశీలో అరెస్టులు

కాశీ, జూలై ౫ —

ఈ జిల్లాలో మూడు కోట్ల కాంగ్రెసు వలంటీర్లు [illegible] ఒకచోట ఇద్దరు వలంటీర్లు అరెస్టుచేయబడిరి మరి కొందరు యొక్కపేరులను పట్టుకొనిరి.

[illegible] కాంగ్రెసు కార్యక్రమము [illegible] అరెస్టుచేయబడిరి [illegible] మాయమైరి [illegible]

మండల సమావేశాధ్యక్షునకు శిక్ష

కాశీ, జూలై ౫ —

[illegible] నారాయణ [illegible] యొక్క అధ్యక్షత్వమున జరుగునని ప్రకటనలు [illegible] పోలీసులు యజ్ఞనారాయణగారిని అరెస్టుచేసి యుండిరి వారి కీదినము 3 నెలల కఠినశైక్షయు, రు 50 జరిమానాయు విధింపబడెను

ఈ దినమ ఉదయము విదేశవస్త్ర దుకాణములను పికెటింగు చేయుచుండగా, ౫ గురు వలంటీర్లు అరెస్టుచేయబడిరి

—

ఖైదీలరోజున పోలీసు కాల్పులు

—

ఇరువురు మరణించుట

కాంటాయివిభాగమున విషాదము

కలకత్తా, జూలై ౭ —

మిడ్నపూరు జిల్లా కాంటాయి విభాగములో [illegible] గ్రామమున ఖైదీలరోజును జరుపుటకు జూలై ౭వ తేదిని [illegible] గ్రామమునకు కాంగ్రెసువారును చాలామంది ప్రోగైరి పోలీసు ఉత్తరువును పడి క్యాబినెట్టుమగుటచే పోలీసులు [illegible] హరిపదనాయక్, [illegible] రామచంద్రసామంత అను నిద్దరు మరణించిరి. చాలమంది గాయపడిరి.

అడ్వొకేటు లాలా శ్యామలాలు గారిపై కేసు

కోర్టువారిని అగౌరవ పరచెనని నేరారోపణము

లాహోరు జూలై 4—

పంజాబు కుట్ర కేసులో ముద్దాయీల తరఫున వాదించిన బారిస్టరు లాలా శ్యామలాలుగారు హైకోర్టు న్యాయమూర్తులను తృణీకరించుచు మాట్లాడెనని ఆయనపై నొక కేసు చేయబడెను.

పంజాబు కుట్ర కేసును విచారణ చేయుటకై హైకోర్టు న్యాయమూర్తులు కొందరు నియమింపబడిరి. సదరు న్యాయమూర్తుల యెదుట లాలా శ్యామలాలుగారు వాదించుచు నిటు చెప్పిరి ఇప్పుడు ఈ కేసు విచారణ చేయుచున్న న్యాయమూర్తుల వలన ఈ కేసు విచారణ చేయబడగూడదనియు వేరొక ఇద్దరు న్యాయమూర్తులను ఈ కేసు విచారణ చేయుటకై నియమింపవలసినదని ప్రధాన న్యాయమూర్తిగారిని ముద్దాయీలు కోరుచున్నారు. అని లాలా శ్యామలాలుగారు పంజాబు కుట్ర కేసు విచారణ చేయుచుండిన న్యాయమూర్తులతో కోర్టులో చెప్పెను. ఇట్టి వాక్యములను కోర్టులో సదరు న్యాయమూర్తుల యెదుట పలుకుటవలన సదరు న్యాయమూర్తులను నియమించిన ప్రధాన న్యాయమూర్తిని తృణీకరించుట యగుననియు ఇట్టి తృణీకృతి భావముతో మాట్లాడినందులకై లాలా శ్యామలాలు గారు నిందార్హులనియు అట్టిరీతిగా ప్రధాన న్యాయమూర్తిని తృణీకరించినందులకై ఎందువలన శిక్ష విధించబడగూడదో సమాధానము చెప్పుకొనవలసినదని లాలా శ్యామలాలు గారికి ప్రధాన న్యాయమూర్తియగు సర్ అలన్ బ్రాడ్వేగారు నోటీసు జారీ చేసిరి.

ఈ కోర్టువారిని తృణీకరించె నని లాలా శ్యామలాలుగారి తరఫున యీక్రిందిరీతిగా వాదింపబడెను.

తృణీకరింపబడినది ప్రధాన న్యాయమూర్తి. తృణీకరించినట్లుగా నిందితుడైనవాడు లాలా శ్యామలాలుగారు. కనుక ఫిర్యాదుచేసినది ప్రధాన న్యాయమూర్తియును ముద్దాయి లాలా శ్యామలాలుగారును అయి యున్నారు. ఫిర్యాదు యయిన ప్రధాన న్యాయమూర్తిగారే యీ తృణీకారపు కేసును విచారణచేయుటకు విచారణ కర్తగానుండ వీలులేదు. కనుక వేరొక యితర న్యాయమూర్తి యెవరైనను యీ నేరమును విచారణ చేయవలెను.

అదియునుగాక, ముద్దాయీల తరఫున శ్యామలాలుగారు వాదించుచుండినప్పుడు ముద్దాయీల అభిప్రాయములను కోరికలను కోర్టువారికి తెలియపరచవలసిన విధి. శ్యామలాలుగారిపై నున్నది. తమ కేసు విచారణ చేయుచున్న న్యాయమూర్తులవల్ల తమ కన్యాయము కలుగజేయబడునని యు, వేరొక యిద్దరు న్యాయమూర్తులను నియమించుట అవసరమనియు అట్లు నియామకము కొరకై ప్రధాన న్యాయమూర్తిని ముద్దాయీలు కోరదలచి యున్నారనియు ముద్దాయీల తరఫున వాదించుచు శ్యామలాలుగారు ముద్దాయీల కోరికను కోర్టువారి కెరింగించిరి. కనుక యిట్టి అభిప్రాయ నివేదన కోర్టువారిని తృణీకరించుట కాజాలదు. ఈరీతిగా అభిప్రాయ నివేదన చేయుట సక్రమమే యని న్యాయవాదులసంఘపు అధ్యక్షుడగు లాలా జగన్నాథ అగర్వాలుగారు కూడ కోర్టువారికి తెలియజేసిరి.

కోర్టువారి తరఫున ప్రధాన న్యాయమూర్తియు సర్ అలెన్ బ్రాడ్వేగారు వాదించిరి.

శ్యామలాలుగారు పల్కినమాటలకు క్షమాపణ చెప్పుకొనవలయునని కోరబడెను. కాని శ్యామలాలుగారు క్షమాపణ కోరము అనిరి.

నేటి మధ్యాహ్నము కేసులో తీర్పు యీరీతిగా చెప్పబడెను.

శ్యామలాలుగారు పల్కిన మాటలు కోర్టువారిని తృణీకరించినట్లుగా భావించుటకు అవకాశము కలదు. కాని, ఆయన అట్టి తృణీకార భావముతో ఆ మాటలను పల్కియుండలేదని చెప్పుచున్నారు. కనుక ఆయన సదుద్దేశము తోడనే పల్కెను. కనుక ఆయనకు శిక్ష విధించుటలేదు. కాని ఆయన పల్కిన మాటలను యీ కోర్టువారు పూర్తిగ గర్హించుచున్నారు.

కుట్రకు సంబంధించినది

అనుమానముమీద లారీ సోదాచేయుట

"దోపిడి చేయుటకై కుట్రాలోచన చేయుచు దానికి తగిన యేర్పాటులను చేయుచుండిరను అనుమానముమీద గుర్దస్పూరు పోలీసువారు లారీ నొకటి జాదివాలులో అపి సోదా చేసిరి. అందొక మనుష్యుని రివాల్వరు కొన్ని నాళములతో పట్టుకొని అరెస్టుచేసిరి. గుర్దస్పూరునందు రెండు బాంబులు రెండు తుపాకులు దొరికినవి పోలీసువారు జాగ్రతగా మూలమూలలు వెదకుచున్నారు.

దౌర్జన్యముచే అసత్యపు సాక్ష్యము చెప్పింప ప్రయత్నించుట

పోలీసు అధికారులమీద హైకోర్టులో కేసు

పోలీసు ఇన్స్పెక్టరు, డిప్యూటీ సూపరింటెండెంటు, జిల్లా మేజస్ట్రేటు నాస్లమీద ఫౌజసింగు దులిప్సింగు, వీరు ముగ్గురు కలసి హైకోర్టులో కేసు పెట్టిరి.

"ఇదివరలో గుజరనువాలా జిల్లా మేజస్ట్రేటుగా పని చేసిన లాలా ముల్క్‌రాజ్ గారిమీద నేరారోపణకై అసత్యపు సాక్ష్యమునకై మమ్ములను సబ్ ఇన్స్పెక్టరుగారు నిర్బంధించిరి. మేమందులకు సమ్మతింపనందువలన మమ్ములను డిప్యూటీ సూపరింటెండెంటు గారియొద్దకు గొనిపోయిరి. జిల్లా మేజస్ట్రేటుగా తావిధముగా ఉత్తరువొసంగెననియు ఆ విధముగా మేము సమ్మతించవలెననియు సూపరింటెండెంటుగారు చెప్పిరి. అప్పుడు కూడ మేము లొంగనందున మమ్ములా కప్పులో నిర్బంధించి కొట్టి భయపెట్టి పలువిధముల మమ్ము హింసించిరి. తుదకు మామీద ఎద్దును దొంగిలించితి మను నేరారోపణ గావించిరి.„ అని వీరు హైకోర్టులో దాఖలుచేసిన కేసునందున్నది.

లాహోరులో విదేశవస్త్ర దుకాణము దగులబడుట

ఒక విదేశవస్త్ర దుకాణము నిప్పంటుకొనెను. దుకాణము పూర్తిగా తగులబడిన తర్వాత మంటలనార్పగలిగి ప్రజలు తెలిపికొనిరి దీనిలో కొంతభాగము మాత్రమే యిన్సూరు చేయబడినదని తెలియుచున్నది.

బారిసాల్ జిల్లా సభ జరుగుట

పోలీసులు జోక్యము కలిగించుకొనలేదు

బారిసాల జూలై 7—

జిల్లా రాజకీయసభ నిన్న బనేరిపరాలోవి బంకె మాతరం టౌనులో నిన్న జరిగెను. చాల మంది ప్రతినిధులు సభకు వచ్చిరి. పోలీసులు సభకు వచ్చిరి. పోలీసులు జోక్యము కలుగజేసికొనలేదు.

బోలెపూరునందు అద్భుతము

ఒకచెట్టు ఉదయమున పడుకొని సాయంత్రము లేచుట

కలకత్తా జూలై 9:—

రవీంద్రనాథ టాకూరుగారి విశ్వభారతి విశ్వవిద్యాలయమున్న బోలెపూరుకు నాలుగు మైళ్ళ సమీపమున నున్న నొక గ్రామములో ఒక చెట్టు ఉదయము నేలమీద పడుకొని, సాయంత్రము నగుసరికి మామూలుగా నిలువబడుచున్నది.

పోలీసు కానిస్టేబిలు బందిపోటుదొంగగ మారుట

ఢిల్లీ జూలై 8:—

కుందనసింగు, జవేలుసింగు అను ఇరువురు పోలీసు కానిస్టేబిలులు ఇటీవల కొంతమందిని చేర్చుకొని 6 బందిపోట్లు దొంగతనములు జరిపిరి. జవేలుసింగు కొంతకాలముక్రిందనే ఉద్యోగము వదలియుండిరి. జవేలుసింగును పోలీసువారు అరెస్టుచేయగా అతడు ఇతర బందిపోటు దొంగల జాడలను పోలీసువారికి తెలిపెను. అందుపై పోలీసువారు కానిస్టేబిలు సురప్రస్సింగుగారి ఇల్లు సోదాజేసిరి. ఒక రివాల్వరు పోలీసువారి ఉడుపులు దొరికినవి. దొంగలు పోలీసువారి ఉడుపులను ధరించి బందిపోటు దొంగతనములు జరుపుచుండిరని తెలియుచున్నది.

తుపాకి లైసెన్సులు రద్దుపరచుట

హరతాళమున పాల్గొనినందులకు

ఆందోళనకారులచే నాజ్ఞాపింపబడిన హరతాళమున పాల్గొనినందులకు 39 మంది వర్తకుల తుపాకీ లైసెన్సులు రద్దుపరచబడినవి.

ప్రకటన

డా॥ అప్రమ సమాజుజంగు సఫాయి కమిష్నరుగారి పక్షమున

బల్దా పటేలియు చాదరుఘాటు ఆవరణలకు చెందిన కొందరు ఇంటి యజమానులు ఇండ్లను కట్టించుకొనుటకు అజ్ఞబడయుటకుగాను ఆజారు, అమర్దాదు నెలల మధ్య మామహాక్మాలో విజ్ఞప్తులను పెట్టుకొనియుండిరి. అజ్ఞాపత్రములను బడయగలిగిన వారిలో కొందరింకను అట్టి ఆజ్ఞాపత్రములను తీసుకొని వెడలలేదు. అట్టి తీసుకపోని ఆజ్ఞాపత్రముల పట్టిక, పేరు స్థలము, తేదీ మొదలగు వివరములసహా మామహాక్మా జోర్డుపైన తగిలించియున్నది. అవసరమగు మహాశయులు మాకచేరిసమయములో వచ్చి పట్టికనుచూచి తమతమ ఆజ్ఞాపత్రములను తీసుకపోవుటకు తెలుపబడుచున్నారు. కాని మరమ్మతువన్న చెల్లించని ఇండ్ల ఆజ్ఞాపత్రములు మాత్రము నిరయమునునంతవరకు యివ్వబడవు.

కమిష్నరు సఫాయి.

గోలకొండ పత్రిక

అంగీరస నామ సం॥ ఆషాఢ శు॥ ౬

శనివారము

దేని భావమేమి తిరుమలేశా?

గష్తీ నిషాన్ 613

మూడు నెలల పరిమితి దాటి

నేటికి ౧౩౨ దినములైనవి.

కృషి కార్యాలయము

మొన్న మొన్ననే మహ మ॥ ఘ॥ నిజాము ప్రభువుగారిచే ప్రారంభింప బడిన ఇండస్ట్రియల్ స్కూల్ (కృషికార్యాలయము) యొక్క వివరములు పేరుచో ప్రకటింప బడినవి. కాలిన్సుగారి శ్రద్ధ, అభిమానము, పట్టుదల ఈ గుణముల ఫలితముగా నీపాఠశాల యేర్పరుపబడినది. ఇందు వడ్లపని, నేతపని, జరీపని, లోహపుపని, రంగుపని, మున్నగునవి నేర్పింతురు. ఈ హస్తపరిశ్రమలు బీదవారికి చాల లాభము కలిగినవిగా నుండగలవు. ఈపాఠశాలలో జేరువారు మెట్రిక్కుగాని మిడిల్ గానికూడ పరీక్షకావలసిన అవసరము లేదు. బహుశః జనుల భాషలలో అనగా తెనుగు మరాటీలో గూడ విద్యనేర్పింతురని వినుచున్నాము. వంశపారంపరేణ అదేవృత్తిగా జీవించు నేతగాండ్రు మున్నగువారు అనగా సాలెవాండ్రు రంగ్రేజీవారు, వడ్లవారు, కమ్మరివారు, తాముగాని, తాము పిల్లలుగాని యీ పాఠశాలలో చేరినట్లయినవారి కుచితముగా విద్య చెప్పింతురు.

ఈ విద్యలలో విశేషమేమన మన పూర్వపు మోటుమగ్గములపై నేత, మన మోటు కమ్మరి పని వడ్లపని, మన జన్మనీ రంగులతో అద్దకము చేయుపని, యివన్నియు పురాతనము గాను, చాల నిదానముతో కూడినవియు, చాల మోటును లాభము లేనివిగా నున్నవి. పాతకాలపు గుంత మగ్గముపై నేయువాడు దినమునకు ౧ గజముకూడ నేయజాలరు. దినమంతయు పనిచేయుటవలన వారి నడుములు పట్టుకొని పోవుచే ఫలించునా. లాభము లేదు. అటుగాక యీ పాఠశాలలో నేర్చుకొనిన నీక్రొత్త మగ్గములు, అందుపై సులభముగా, సుఖముగా, శీఘ్రముగా చేయుట దినమునకు సుమారొక రూపాయి యిబ్బంది లేని ఆదాయమును గా సంపాదించుటకు వీలగు సాధనములు. ఇట్టి శక్తిగల పరిశ్రమలను నేర్పింతే కాక బీదజనులు తాము స్వతంత్రులుగా జీవింపదలచిన కాలిన్సుగారికి దరఖాస్తు పెట్టుకొనిన వారిచ్చిన మగ్గము సామానులు మున్నగునవి వారికిచ్చుటకు సైకము గూడ కిస్తులపై యిచ్చిన నొప్పుకొందురు.

ఇట్టి యమూల్యమైన అవకాశములను మన పల్లెటూరి జనులు పోగొట్టుకొనకూడదు. మా యీయభిప్రాయమును చదువు పల్లెటూరు సోదరులు వెంటనే తమతమ గ్రామములలోని రంగ్రేజీ, వడ్ల, సాలె, వారితో దరఖాస్తులు పెట్టించి ఈపాఠశాలలో జేర్పించిన తమసోదరులకు చాలా యుపకారము చేసినవారగుదురు.

ప్రభుత్వము వారికిని సూచన యేమన మా పల్లెటూరి సోదరులకు చాలమందికిని, వారి వెంటనుండు పశువులకును చాల భేదము లేదు. వారికి విద్య లేదు. దానికితోడు దరిద్రులు. అట్టివారు హైదరాబాదు నగరమునకు వచ్చి నేర్చుకొనవలెననిన వారికి జీవనోపాయము చెడిపోవును. నగరములో వారుండుటకు వసతులు లేవు. ఖర్చులు భరింపజాలరు. అట్టివారికి సహాయము చేయు నదుపాయము లేవియో ఆలోచించ వలసియున్నది. అప్పుడప్పుడు జాతరలలోనే కాక తాలూకాలయందు తమపరిశ్రమల ప్రదర్శనము లేర్పాటుచేసి తహసీల్దారు ద్వారా రైతులపిలిపించి వానియెదుట ప్రదర్శించి వానిలాభములు వారికి బోధింపవలెను.

స్థానికవార్తలు

సనాతన ధర్మసభ

హైదరాబాదు సనాతన ధర్మ కార్యదర్శి పదవికిగాను శ్రీయుత వాకీము వాలగోవిందరావుగారి స్థానమున శ్రీయుత పండిత హరినారాయణ శర్మగారు యెన్నుకొనబడిరి.

హైదరాబాదు స్వదేశీ ఉద్యమము

సికింద్రాబాదు రాష్ట్రీయోత్తర జాతీయ సేవక సంఘ సభ్యులు, శ్రీ బాలకిషన్ రావు బి ఏ బి ఎల్ గారు సంక్రింది టెలిగ్రాం మ॥ ఘ॥ నైజాము ప్రభువుగారికి పంపిరని తెలియుచున్నది.

„సికింద్రాబాదు రాష్ట్రీయోత్తర జాతీయ సేవక సంఘ సభ్యుల పక్షమున ముఖ్య దాబారు గృహపరిశ్రమ విద్యాలయ ప్రారంభోత్సవ సందర్భమున, దేశీయ వస్తువులను వాడుట స్వరాష్ట్రీయ విధముచేయుచున్న వస్తువులనే కొనవలెనని ప్రజలను ప్రోత్సహించినందులకు గాను మహోన్నతులగు ఏలినవారియెడ ప్రగాఢ కృతజ్ఞత దెలుపుచు మిగుల వినయ నమ్రతతో వందనము లర్పించుచున్నాము. సామాన్యజనుల సహాయము సహించిన వారి పరిశ్రమలను యెల్లప్పటికిని పరిపాలించుటయందు ఏలినవారియెడల వారి ఋణమును దెలియపరచుటకు మిగుల నమ్రతతో కృతజ్ఞత ప్రకటించుచున్నాము. స్వాములవారు మునుప్రదర్శించిన యొక్కప్పుడగల హిందూ పూర్వుల ప్రకటన పూర్వము నుండియే మహా ఘనతవహించిన వారి కృత్యము లాభకారులనియు, మా హృదయమందు నాటుకొనియున్న రాజభక్తియందు గొప్ప పరిమార్పును కలిగింప చేసినవి„

„హైదరాబాదు వస్తువులనే కొనుడు” అను ఉద్యమము సర్వవిధముల జయప్రదమగుగాక!

యువరాజుల భార్యలు

మైసూరు ప్రధానమంత్రులగు సర్ మిర్జా యిస్మాయిలుగారి భార్య హైదరాబాదు యువరాజుల పత్నీలకములగు రా॥ దుర్రుశెహ్వారు, రా॥ నిల్ఫర్‌గారలకు, కోరల్ల భవనమునందు గతగురువారము నాడు దివ్యమైన తోటవిందు జరిపిరని తెలియుచున్నది. తోటయంతయు చిత్రవిచిత్రమైన రంగుల గల విద్యుద్దీములచే వెలిగింప బడెను. పై విందుకు రాజయుననగరము మహారాణి గారును తదితర స్థానిక ప్రముఖులు పలువురు వచ్చిరి.

నిషేధపు ఉత్తర్వు

పూర్వపు సికింద్రాబాదు పోలీసు అమీనుగా నుండిన శ్రీ॥ క్వానజ్ గార్ని ఇరువదినాలుగు గంటలలో శరిజైన్న ప్రాంతములను వదలిపోవుటకు గాను నోటీసు యిచ్చిరి. వీరు మొదలు మోత్తలు చేయుబడి, పిదప అధికార విచారణ పిమ్మటనుద్యోగమునుండి తొలగింపబడిరి.

ప్లేగు లెక్చర్లు

ప్లేగు స్పెషల్ అధికారులగు ఎస్ రాఘవేంద్రరావు గారు, ప్లేగు, మారి, చలిజ్వరము, మొదలగు అంటువ్యాధుల నిరోధకోపాయముల విషయమై శ్రమము పడని వకులను భూతద్దముల ద్వారా ఈక్రిందినిర్ణీత ప్రదేశములందు, ఉపన్యాసములు జరుగునని తెలుపుచున్నారు.

3 తహతేదదు శనివారము సా॥ ౬–౨౫. గంటలకు చుడీ బజారు వద్ద, అయిదవ తహతేదదు సోమవారము దినము సా॥ ౬–౨౫ టికి బ్రాహ్మణ వాడియందు, ౭ వ తహతేదదు బృహస్పతివారము సా॥ ౬–౨౫ టికి దూళ్పేటయందు.

ప్రభుత్వగృహ నిర్మాణము

మాలపల్లి గృహనిర్మాణ సమస్య పైపత్రికలు వ్యాసములు వ్రాసియుండెను

నగరోద్ధారక బోర్డువారి అభిప్రాయానుసారము, వాయువు, వెలుతురు, వ్యాపకమునకై తగుసలము వదలిరయే, ఆ ప్రదేశపు గృహనిర్మాణము జరుగుచున్నది (౨) క్లాసుఇండ్లు. రెండువైపుల కట్టినప్పటికిని చాలినంతభూమి విహారప్రదేశముగా పనికివచ్చుటకు వదలబడుచున్నది. ఇండ్లముఖ్యపుగోడల యొకయింటినుండి మరియొక యింటికి నిక్కి చూచుటకు వీలుగానుండునట్లు సరియగు యెత్తుగా కట్టబడుచున్నవి జనసామాన్యమునకీ విషయము తెలియబడును గాక!

(ప్రెస్ నోటు)

తీవ్ర మోటారు ప్రమాదము

ఎనమిది వత్సరముల వయస్సుగల అగయ్యలను బాలుడు నవాబు నాజరు యార్జంగు బహదురుగారు బంగ్లాముందరనుండి పోవుచుండగా టాక్సీ మోటారొకటి వెనుకనుండి ఢీకొనియెను డ్రైవరు వెంటనే బాడీ ఆపెను కాని పిల్లవాడు ప్రాణాపాయముని లోయుండుటగని మోటారును వేగముగా తోలుకొని పారిపోయెను. స్పృహ తప్పియున్న ఆ పిల్లవాడు ఆఫ్జల్‌గంజు డాక్టరు ఖానాకు గొంపోబడి, ఉపచారము జరుగకముందే మృత్యువు వాతబడెను పోలీసువారు పరిశోధన జరుపుచున్నది

రాజవీధి దోపిడి

మంగళవారము ౨౨ వ జూలై మాసపటెర్నుభాముని యొక్క విచిత్రమైన రీతి జరిగినది బ్యారిస్టరు హుమాయూను మిర్జాగారి గుమాస్తా నొకడు నాషనల్ బ్యాంకులో చెక్కు మార్చుకొని నాలుగు మూర్ల రూపాయల కరెంటు నోట్లు కొని పోవుచుండెను అతనిమార్గమధ్యమున చెరువు వద్దకి రాగానే ౧౬ సంవత్సరములగు మనుష్య శిశువును వెనుకనుండివచ్చి బాకుతో వాడిచి అతని క్రిందపడద్రోసి నోట్లను దొంగలించి పలాయన మైరి బ్యారిస్టరుగారి సేవకుని అఫ్జల్‌గంజు డాక్టరు ఖానాకు పంపవేసిరి. పోలీసు గాండ్రడిచెను చిక్కలేదు నైజాము పోలీసు పరిశోధన చేయుచున్నది

లాకాలేజీలో చేర్చుకొననందులకు దావా కపీసుసింగు రిజిస్ట్రారుగారిమీద 25,000 దావా వేయుట

కపీసుసింగు వీరు బి. ఎ. కాలేజి విద్యార్థి. ఈతనికి మొదట గవర్నరుని చంపదలంచిన కుట్ర కేసులో ఉరిశిక్ష విధించిరి. కాని తర్వాత అపీలులో విడుదలచేసిరి. వీరిని లాకాలేజిలో చేర్చుకొనుటకు రిజిస్ట్రారుగారు ఉత్తరు వీయలేదు. దుష్టుడను అనుచు తనిగూడ యిదేమాదిరిగా విడుదలగావించిరి. అతని కాలేజిలో చేర్చుకొనిరి. కపీసుసింగు రిజిస్ట్రారుగారిమీద 25,000 రు దావా వేసెను.

శ్రీ శ్రీనివాసయ్యంగారు

కొచ్చిన్ హార్బరు సందర్శించుట

కాలికట్టు, జూలై ౯.—

శ్రీ శ్రీనివాసయ్యంగారు కొలంబోనుండి కొచ్చిను హార్బరు సందర్శించెదరని విశ్వాసనీయముగ వార్త తెలియుచున్నది

చెరసాల యినస్పెక్టరు జనరలు గాంధిమహాత్మునితో సంభాషించుట

పూనా, జూలై ౭.—

జూనెల ౬ వ తేదీని చెరసాలల యినస్పెక్టరు జనరలు ఎరవాడ చెరసాలలో గాంధిమహాత్మునితో సంభాషించిన మాట నిజమే గాని ఆతడు రాజకీయములను గూర్చి మాటలాడలేదు, అతడు మామూలు ప్రకారము ఎరవాడ చెరసాలను తనిఖీచేయుటకు వెళ్లెను, అపుడు ఖైదీల నందరిని చూచుట వాడుకయై యున్నది. అటులనే గాంధిగారినిగూడ చూచెను, అని దొరతనమువారు ప్రకటించిరి.

చేతికర్రలో తుపాకి

బొంబాయి, జూలై ౭.—

నేటిదినము ఉదయము భేండీబజారులో ఒక మహమ్మదీయుడు ఒక పెద్దచేతికర్రతో నడుచుచుండగ పోలీసువారు సంశయముపై ఆ చేతికర్రను పరీక్షచేసిచూచిరి చూచుటకు చేతికర్రవలె నుండెనుగాని ఒకతట్టు నున్న పిడినిత్రిప్పగతుపాకి గొట్టము అందు కనుపడెను పోలీసువారతనిని అరెస్టుచేసిరి.

బోర్డు ఆఫ్ కంట్రోలును ఏర్పరుచుటకై ప్రయత్నములు

బొంబాయినందలి అల్లరులను అణచుటకై ఒక బోర్డు ఆఫ్ కంట్రోలును ఏర్పరచవలయునను ఉద్దేశముతో కార్పొరేషను మేయరుగారు నగరమునందలి ప్రముఖుల సమావేశమును జరిపిరి. ఈబోర్డునందు నలుగురు హిందువులు, నలుగురు మహమ్మదీయులు భారత వర్తకసంఘపు ప్రతినిధి యొకడు, ఆంగ్లేయ వర్తకసంఘపు ప్రతినిధి యొకడు, యుండవలయునని యు వీరు ౧౦ మంది కార్పొరేషను మేయరుతోకలసి మొత్తము ౧౧ మంది ఒకబోర్డుగ ఏర్పడి శాంతి స్థాపనముకై పోలీసు కమిషనరుతో కలసి పనిచేయవలయునని ఉద్దేశింపబడెను. ఇరుతెగలవారును పురప్రముఖుల రాయబారము శనివారమునాడు గవర్నరుగారిని సందర్శింప వలయునని కూడ తీర్మానింపబడెను ... ప్రభుత్వపు హోంమెంబరు నగరమునందుండిన ... ఇకమీదనైనను హోం మెంబరుగారు నగరమునందే యుండవలయునని యు తీర్మానింపబడెను. కాని బోర్డు సభ్యులపేర్లు సూచింపవలసినప్పుడు మహమ్మదీయ సభ్యులలో భేదాభిప్రాయము లేర్పడెను అందువలన మహమ్మదీయులు ప్రత్యేకముగ సమావేశమై నాలుగు పేర్లను సూచింపవలయునని తీర్మానింపబడెను. ప్రముఖుల సభ రేపటి దినమునకు మరల వాయిదా వేయబడినది.

సుభాష చంద్రబోసుగారి అనారోగ్యము

జబ్బులపురము చెరసాలనుండి శ్రీయుత సుభాష చంద్రబోసుగారు ౨౯-౬-౩౧ న కలకత్తాలో నొక మిత్రునకు వ్రాసినలేఖలు కలకత్తా ... సాంఖ్యాధికారులు ప్రకటనకు పంపిరి

„పది రోజులనుండి నాకు యిటువంటి వార్త లేమియును తెలియుటలేదు ఉద్రేకముల దేనిని యిదివరకు యిచటనే జరుగుచుండెను అపుడు లేఖలు మాకు త్వరగా చేరుచుండెను ఇపుడు అన్నిలేఖలను పరీక్షనిమిత్తము కలకత్తాకు పంపవలెనని క్రొత్త ఉత్తరువులు వెయ్యబడుటవలన చిక్కులు కలిగినవి అవి ఆనావశ్యకమగు మానసికమును పరీక్షించుట కిదియొక క్రొత్త పరీక్షయని నిశ్చయించి నేను తలచెదను చివరకు యిది ఎటుల ముగియునో చూచెదముగాక

నేను యిచటనుండి వ్రాసినలేఖలు చేరవలసినవారికి చేరినవో లేవో తెలుసుకొనుటకు నాకెట్టి ఆధారము లేదు నేనిచటనుండి వ్రాయుచున్న లేఖలలో కొన్ని దారిలో పోయెను చున్నవనియే నేను తలంచుచున్నాను.

నా శరీరస్థితి వెనకటివలెనే యున్నది ప్రతిదినమును కొద్దిగా జ్వరము తగులుచున్నది. కీళ్లనొప్పులు నడుమునొప్పి కాలేయములో నొప్పి పెద్దప్రేగులో బాధ మున్నగునవన్నియు ఎప్పటివలె నే యున్నవి. అపుడు తూనిక ౧౮౦ పౌనులు నేను చెరసాలలో వచ్చిన లోజున ౧౫౩ పౌనులు తూకమూ ... ౨౭ పౌనులు తగ్గినది,

సర్వశ్రీ జయకరుగార్ల రాజీనామాలు పంపుట

అలహాబాదు, జూలై ౭.—

రౌండుటేబిలు సలహాసంఘపు సభ్యులగు సర్వశ్రీ జయకరుగార్లు తమ సభ్యత్వమునకు రాజీనామా యొసగిరని తెలియుచున్నది.

షోలాపూరులో జరిమానాను వసూలు చేయుట

షోలాపూరు, జూలై ౭.—

౧౯౩౦ సంవత్సరపు శాసనోల్లంఘనోద్యమము సందర్భమున జరిగిన అల్లరులకుగాను షోలాపూరు నగరముపై జరిమానా విధింపబడెను ఈ జరిమానా మొత్తమును మునిసిపాలిటీవారు ప్రజల వద్దనుండి వసూలు చేయవలయునని ప్రభుత్వమువారు నిర్ణయించి యుండిరి. ఈజరిమానా మొత్తములో ఇంకను ౧౫౧౬౨ రూప్యములు వసూలు కావలసి యున్నవి ఈ మొత్తమును వసూలుచేయ ప్రభుత్వమువారు ప్రారంభించిరి. షోలాపూరునందలి హిందు గృహస్థుల వద్దనుండి ఈ మొత్తము వసూలుచేయబడును, ప్రభుత్వోద్యోగులు ఏమియు చెల్లింప నక్కరలేదు.

నష్టపరిహారపు కేసు త్రోసివేయబడుట

౧౯౩౦ సంవత్సరము మే ౮ వ తేదిన మిలిటరివారు తుపాకులు కాల్చిన సందర్భమున రాజబహ అను యొక యువకుడు మరణించెను. ఈ యువకుని తండ్రి ౫౦౦౦ రూప్యములు నష్టపరిహారము కోరుచు ఇండియా మంత్రిగారిపై కేసు తెచ్చిరి. షోలాపూరు సబార్డినేటు జడ్జిగారు కేసువిచారించి కేసును కొట్టివేసిరి.

లండనులో మహమ్మదీయ నాయకుల ప్రచారము

పార్లమెంటు సభ్యులకు విన్నపము

లండను, జూలై ౭ —

నేడు పార్లమెంటు భవనమున కామన్సుసభా సభ్యులను ప్రభువులసభ సభ్యులునుగూడ సమావేశమైరి. నూతన రాజ్యాంగ విధానమున మహమ్మదీయుల హక్కులనుగూర్చి ఆసభలో సర్ ఉమరు హయతుఖాను, హాజీ అబ్దుల్లాహరూను, నారిసు అమీరాలీగారు మాటలాడిరి. „బ్రిటిషువారు ప్రపంచము నందంతటను సామ్రాజ్యత్వమును పూర్తిగా రూపుమాపిరి అట్టివో యిండియాలో అత్యధికముగ రాజభక్తి గల ౭౦౦ లక్షలమంది మహమ్మదీయులను హోసలుగా ... బ్రిటిషు వారటుల సమ్మతింపగలరు?” అని హయతుఖానుగారు నుడివిరి . హిందువులకును, మహమ్మదీయులకును గూడ సంతృప్తిని కలిగింపవలెనన్న బ్రిటిషువారాలోచింపగూడదు. న్యాయమును బట్టియే పరిష్కరింపవలెను” అని హారూనుగారు తెలిపిరి. బొంబాయి అల్లరులలో రెండు నెలలలో ౨౫౦ మంది మృతినొందిరి సివిలు గవర్నమెంటు అధికారము తొలగిపోవునట్లు చేసి జనులనో యొగనును చెప్పజాలరు సామాన్య ప్రజల స్వాతంత్ర్యమునకే భంగము కలుగుచుండగా దొరతనమువారు కన్నులు మూసికొని చూచుచున్నారు. అల్ప సంఖ్యాకులగు ప్రజల నిటుల పీడించుచున్నచో వారెటుల బ్రతికెదరు” అని అమీరాలీగారు తెలిపిరి

సభవారు సర్ రెజినాల్డు క్రాడకుగారు అధ్యక్షత వహించిరి . పరిశీలనార్థకాలము బ్రిటిషు ప్రభుత్వమువారి ఆధిపత్యము ... హిందూ మహమ్మదీయ నిరోధములు ... (రాయిటరు)

గుజరాతు రాష్ట్రీయము

పతాక ప్రతిష్ఠింపబోవుచున్నప్పుడు అరెస్టులు

అహమ్మదాబాదు, జూలై ౭.—

కాంగ్రెసు కార్యాలయముపై భారత జాతీయ పతాకను ప్రతిష్ఠింప బోవుచుండగా ౧౦ మంది కాంగ్రెస్ శాంతి సైనికులు అరెస్టుచేయబడిరి ఈ కాంగ్రెస్ భవనము పోలీసుల చే వశము చేసికొన బడెననియు, అహర్నిశము లు పోలీసులచే కావలా కాయబడు చుండెననియు మాకు తెలియుచున్నది

„స్వతంత్ర భారతదేశము” అనుపదములతో చెక్కబడిన పతకములు నిషేధింపబడుట

(గెజెట్టు ప్రకటన)

„స్వతంత్ర భారతదేశము” అను పదములతో నే భాషయందైనను చెక్కబడిన పతకములు బ్రిటిషుయిండియాలోనికి తేబడరాదని ఇండియా ప్రభుత్వముచే గావింపబడిన నిషేధపు ఉత్తరువు యీ వారపు పోర్టుసెంటు జార్జి గెజెట్టులో ప్రకటింప బడినది.

క్రొత్త ఆర్డినెన్సును గూర్చి భారతస్త్రీల సంఘమువారు నిరసించుట

మహాసభ లో సమావేశము జరుగుట

మదరాసు జూలై ౭.—

నేడు ఉదయమున ఎగ్మూరులో హాంప్టను తోటలో భారత స్త్రీలసంఘము (ఉమెన్సు యిండియను అసోసియేషను మదరాసు) వారి సభ జరిగినది

౧. ప్రజాభిప్రాయమును పూర్తిగా త్రుణీకరించి మరల క్రొత్త ఆర్డినెన్సును అమలులో పెట్టుటవలన దేశమునందన్ని తరగతులవారిలోను మనస్తాపమును ఆగ్రహమును చాల అధికమగుచున్నవి పౌరులు తమ అభిప్రాయమును స్పష్టపరచుటకు వారికి సహజముగానున్న హక్కులకు భంగము కలుగుచున్నది. కావున వెంటనే ఆర్డినెన్సును రద్దుపరచవలెను దౌర్జన్యముతో సంబంధములేని రాజకీయ ఖైదీల నందర్ని వదలవలెను. కాంగ్రెసువారితో రాయబారములను జరుపవలెను అని యీ సంఘమువారు కోరుచున్నారు

(౨) ఇటీవల యిండియామంత్రి చేసిన ప్రకటనపట్ల యీసంఘమువారు ప్రబలముగ అసమ్మతిని ప్రకటించుచున్నారు.

(౩) దేశీయులందరును కలసి అల్పసంఖ్యాకుల సమస్యను వెంటనే పరిష్కరింపవలెను. అరీతి యొక భారతజాతీయతను నెలకొల్పి అఖిల ప్రపంచవాసుల గౌరవమునకును పాత్రులు కావలెను.

(౪) బొంబాయి అల్లరులింకను తగ్గకపోవుట మిక్కిలి సంతాపకరము ఈ అల్లరులనుగూర్చి విచారించుటకు బొంబాయి దొరతనమువారు వెంటనే యొక విచారణ సంఘము నేర్పరుప వలెను. తాము చర్య జరుపవలెను

అను తీర్మానము లామోదింప బడెను

ఒకఆత్మహత్య

మదరాసు, జూలై ౬.—

నిన్నసాయంకాలము జార్జిటవును అర్మీనియను వీధి నెం. ౨౬ గృహమున కేశవులు అనుమోటారు డ్రైవరు కత్తితో పొడుచుకొని ఆత్మహత్య గావించుకొన్నటుల ఆలోకింప బడెను పెగృహములోనుండు నొకసాని వద్ద కేశవులు అనునతడు సెల్లువాడుక కలవాడై నిన్న సాయంకాలము అతడాయింటికి వెళ్లినప్పుడు యాస్త్రీ కేశవులు మద్యపానము గావించి యుండిన కారణమున గృహము వదలిపొమ్మనె నదియు అందువలన కేశవులు కోపావేశుడై తానుకత్తితో పొడుచుకొన్నట్లు తెలియుచున్నది అందుపై ఆ వారస్త్రీ కేకలు వేయగ, పొరుగువారు వచ్చి, కేశవులు అనునతనిని జనరలు ఆసుపత్రిలో ఆస్పత్రియింటికి పంపిరి, మార్గములోనే అతడు చనిపోయెను పోలీసువారు విచారణజరిపి, అతడు ఆత్మహత్య గావించుకొన్నట్లు స్థిరీకరించిరి.

వలంటీర్లకు చికిత్సచేసిన వైద్యునకు శిక్ష

డా॥ టి ని నారాయణ నాయరుగారు వలంటీర్లకు సహాయపడినట్లు క్రిమినలు లా సవరణచట్టము ౧౭(౧) క్రింద కేసు పెట్టబడెను వారు వలంటీర్లకు మందిచ్చిన సహాయమును తాను చేసి నని అంగీకరించెను వారికి ౬ నెలలు కఠినశిక్షయు రు ౨౫౦ జరిమానా విధింపబడెను.

అటవీశాసనోల్లంఘనము

౬ నెలలు కఠినశిక్ష

కాసరగోడు, జూలై ౫.—

అటవీ శాసనములను ఉల్లంఘించుటకై కర్నాటక ... కే తేదిని వెళ్లుచు నరికినందులకై ఇద్దరు వాలంటీర్లకు ౬ నెలలు క॥ శి॥ యును రూ ౫౦ రూపాయీలు జరిమానాయును విధింపబడెను,

కుట్రదారుల అరెస్టు

గురుదాసపూరునుండి అమృతసరునకు కొందరు కుట్రదారులు ప్రయాణమై పోవుచున్నారని పోలీసువారికి ముందుగా తెలిసెను. వారు ఎక్కివెళ్ళుచున్న మోటారు లారీని పోలీసువారు దారిలో అడ్డగించి సోదాచేసిరి. ఈ దేశములో స్వయముగా తయారుచేయబడిన రివాల్వరొకటి వారివద్ద దొరికెను.

గురుదాసపూరులో కొన్నియిండ్లు వెంటనే సోదా చేయబడెను కొన్ని బాంబులు, తుపాకులు, మందుసామానులు దొరికెను. చాలమంది అరెస్టు చేయబడిరి.

ఐరిషుఫ్రీస్టేటు ప్రభుత్వము భూమి మొత్తముల విచారణసంఘము

శ్రీ వి. జే. పటేలుగారి సభ్యత్వము

డివెలరాగారు శాసించుచున్న భూమి మొత్తముల విషయమై విచారించుటకు నియమించబడు సభ్యులలో పటేలుగార్ని ఒకరుగ నియమించవలెనని డివెలరాగారు కోరెదరని రాజకీయ వర్గములలో అనుకొనుచున్నారు. కాని అధికారవర్గమువారి కట్టిసంగతి తెలియదనుచున్నారు.

బొంబాయిలో రౌండుటేబిలు సంఘ సభ్యుల సభ

సహకారము పనికిరాదని చింతామణి శ్రీనివాస శాస్త్రిగార్లు తెలుపదలచుట

ఈ నెల ౧౦వ తేదీ శనివారమునాడు బొంబాయిలో జరుగనున్న మితవాద నాయకుల సభకు కస్వనజు సర్ చిమనలాలు సెతల్వాడుగారు ౪౦ మందికి ఆహ్వానములను పంపిరి వీరందరును వచ్చెదరనియే తెలిసినది. రై. హా॥ శ్రీనివాసశాస్త్రి సర్, తేజబహాదరు సప్రూ సి. వై. చింతామణి, ఏ. రంగస్వామయ్యంగారు జే. ఎన్. బాసుగార్లు యితర స్థలముల నుండి ముఖ్యముగా వచ్చెదరు

„ఇటుపైని రౌండుటేబిలు సంఘసభ్యులు కోరినను వారితో సహకారము చేయవలెనా?" అనునదియే ప్రధానమగు సమస్య „పటేలుగారి ప్రకటనపట్ల అసమ్మతి తెలుపుటకు యిటుపైనిరౌండుటేబిలు సంఘసభ్యులు దొరతనమువారితో సహకారమును సలుపగూడదు." అని నేషనలు లిబరలు ఫెడరేషను అధ్యక్షుడగు సి. వై. చింతామణిగారు సభలో నుపపాదించెదరు. రౌండుటేబిలు సభలోనే సభ్యులుగా నుండవలెనని కోరుచున్నవారు శ్రీనివాస శాస్త్రిగారికి ఆహ్వానము పంపగా శాస్త్రిగారిదీనికి విరోధించినందున శాస్త్రిగారుగూడ చింతామణిగారికి సహాయముగుదురని చాలమంది తలచుచున్నారు ఎట్లైనను దీనినిగూర్చి సభలో చాల చర్చ జరుగగలదు కొన సాగని పాలముఖ్యమైనదిగా నున్నది.

పోలీసుచారుని భంగపఱచుట

ముగ్గురు యువకులకు శిక్ష

హీరలాల్ సుర్తి అనువానిని పోలీసు చారుడని అనుమానపడి చెప్పుల దండను మెడను వేసి, ముఖమునకు తారు పూసి, కాలేజీవీధిలో యూరేగింపు చేసినందులకు షరేకాడా సు, ఉమేశసర్కారు. విధూభూషణగార్లకు ఐ. పి. సి. ౫౦౦ క్రింద ౩ వారములు కఠినశిక్షయు విధింపబడెను

సత్యాగ్రహుల విడుదలలు

కలకత్తా; జూలై ౭:—

డండం జైలునుండి ౧౨ మంది సత్యాగ్రహులు శిక్షా కాలసమాప్తిని విడుదల గాంచిరి.

స్త్రీదరువృత్తినిబంధనలకు రాజకీయ నేరములకు సంబంధముండరాదు

మధ్యపరగణాల శాసనసభలో నొకచిత్తు చట్టము ప్రతిపాదింపబడును

స్త్రీడరువృత్తి నవలంభించువారికి కొన్ని నియమ నిబంధనలను సూచించుచట్ట మొకటికలదు, స్త్రీడరు లెవరైనను రాజకీయాందోళనయందు పాల్గొనినప్పుడు అట్టి రాజకీయవ్యవహారములయందు వారు నేరస్థులైనరోపల సదరు నేరములవల్ల వారు తమవృత్తి నియమములకు వ్యతిరేకముగా ప్రవర్తించినట్లు భావించుటకు వీలు లేదనియు వృత్తి నియమములకును రాజకీయాందోళనములకును ఎట్టి సంబంధముండరాదనియు, అట్టి రాజకీయ నేరములకై నిందితులైన స్త్రీడర్లు తమ వృత్తి నియమములకు వ్యతిరేకముగా వర్తించిరని భావించి హైకోర్టువారు విచారణచేయుట కధికారముండరాదనియు నిర్ధారణ చేయుటకు స్త్రీడర్ల వృత్తి నియమ శాసన సవరణ బిల్లును రానున్న పరగణాల శాసనసభా సమావేశములో ప్రతిపాదింపదలంచినట్లుగా నొక సభ్యుడు ముందుగా తెలియజేసెను

పోలీసు సబ్ ఇనస్పెక్టరను మిషతో ద్రవ్యమపహరించుట

దోపిడీ కేసునకు యిండ్లను సోదాచేయుట

సూరి జూలై 7:—

ఒకను పోలీసు సబు ఇనస్పెక్టరను వేరున వచ్చి చుట్టుప్రక్కల గ్రామములను సోదాచేసెను. దోపిడి కేసు సందర్భమున విచారణకై తాను వచ్చితినని అతడు గ్రామములో చెప్పి సోదాచేసిన వాటిలో కొన్ని విలువగల వస్తువులను తీసికొని నిన్న మాయమైపోయెను. ఈతను గంభీరముగా దుస్తులను ధరించియుండెను.

పన్నుల చెల్లించనందుకు జమీందారు అరెస్టు చేయబడుట

బ్రోచ్ జూలై 8:—

జంబుసరు తాలూకాయందు ఉచెరు అను గ్రామమునందున్న దేశభాయి అను నొక వృద్ధ జమీందారు పన్నులు చెల్లించనందున అరెస్టు జేయబడెను. పోలీసువారు కొన్ని సామానులను జప్తుజేసి తీసికొనిపోయిరి. ప్రభుత్వమువారుజమీను భూములను స్వాధీన పరచుకొనిరని నోటీసు పంపిరి.

వితంతు పునర్వివాహము

మదరాసు జూలై 8;—

విధవా వివాహ సహాయక సభ మదరాసు శాఖ యాజమాన్యమున ఒక వితంతు పునర్వివాహము నిన్న ఉదయము 9 గంటలకు మాంబళములో రా॥ బ॥ టి, భగవంతు గుప్తాగారి గృహమగు సత్యనిలయమందుజరుపబడెను. వరుడు కడప జిల్లా వేంపల్లికి చెందిన శ్రీ తాళం సుబ్బయ్య అను వర్తకుడు వయస్సు 28 యేండ్లు వధువు శ్రీమతి రామలక్ష్మమ్మ కూడా కడపజిల్లా వాస్తవ్యురాలు ఈమె కొలది రోజులు సర్ గంగారామ్ విధవా భవనమున నివాసము జేయుచుండెను. ఈమె వయస్సు 18 యేండ్లు వధూవరులు వైశ్య కులమునకు చెందినవారు శ్రీ కే. జ్ఞానిగారు వివాహమును జరిపిరి.

గృహపరిశ్రమ పాఠశాల ప్రారంభోత్సవము

క్లాలిన్సు గారి యుపన్యాసము

ప్రభుత్వ ప్రచురణ శాఖవారు యీక్రింది విషయమును తెలుపుచున్నారు.—

౫ వ జూలై ౧౯౩౭.—

గృహ పరిశ్రమల, ఉన్నతికై మిగుల ప్రఖ్యాతి గాంచి న నిజాము రాష్ట్రపు స్థానిక గృహపరిశ్రమలను, మేలిమితన ము నందును, వ్యాపార వ్యాప్తి నందును, అభివృద్ధి జెందించు టకై ప్రభుత్వమువారిచే స్థాపింపబడిన గృహపరిశ్రమ విద్యాల య ప్రారంభోత్సవమును, మహాఘనత వహించిన శ్రీనిజా ము ప్రభువుగారు నిన్నటిదినము జరిపినప్పుడు హైదారాబాదు నగరు పరిసరములనున్న [illegible] పురి. [illegible] నాయక సైరు, రాష్ట్రీయ గృహ పరిశ్రమాభివృద్ధి దృష్టితో ప రికించిన అత్యంత ప్రాముఖ్యత వహించు సమావేశమును క న్నుల చూచెను. ఉత్సవ సందర్శనము నకు గౌరవనీయుల గు ప్రభుత్వ సభ్యులును, కొందరు నవాబులును, ప్రభు త్వోన్నతాధికారులును, అప్పటికి వచ్చియుండిరి.

మ॥ ఘ॥ ప్రభువుగారు రాజకుటుంబముతో సహా సా॥ ౫-౧౫ గంటల కప్పటికి విచ్చేసిరి. ముహద్ జాదాలును, మహారాజా సర్ కిషన్ ప్రసాదు బహదూరును, మంత్రివర్గము వారును, ఉన్నతాధికారులు మొదలగువా రందరు స్వాగ తత మొసంగిన పిమ్మట రాజ సమూహము సభారంగము లోనిపీఠము లలంకరించిరి ప్రభుత్వ వ్యాపార పరిశ్రామిక శాఖ కార్యదర్శులగు మిస్టరు టి ఏ. క్లాలిన్సుగారు, రాజా సమక్షమునకు యీ క్రింది విన్నపత్రమును సమర్పించిరి

౧. వ్యాపార పరిశ్రామిక శాఖ పక్షమునుండి, ఈగృ హపరిశ్రమ విద్యాలయ ప్రారంభోత్సవమును జరుప ప్రయా సమును [illegible] మహాఘనత వహించిన ప్రభువుల వారికి హృదయపూర్వక కృతజ్ఞతను దెలుపుచున్నాను రాష్ట్రీయ గృహపరిశ్రమలయందు, మ॥ ఘ॥ ప్రభువులవారు గైకొనుచున్న సుప్రసిద్ధ శ్రద్ధయును, మరియు ప్రభువులవా రు గ్రామ కార్మికులను [illegible] పోషక త్వమును, కార్మికుల నేకుల, వారికి సహాయమొనర్చుటకు ప్ర యత్నించుచున్న [illegible] ప్రోత్సహించుట యును గొప్పపనిచేసినవి

౨. ఈ సంస్థ హైదరాబాదు గృహపరిశ్రమలను, అందు ముఖ్యముగా, చేనేత, రంగాయింపు అద్దకము మొదలగు, పరిశ్రమలను [illegible] నుద్దేశింపబడినది [illegible] హైదరాబాదు రాష్ట్రమున తొడుగబ డు [illegible] మూడవభాగము, [illegible] ములపైననే [illegible] గృహపరిశ్రమ [illegible] బట్ట, వెండి బంగారపు జరీ మొదలగు [illegible] సంవత్సర మునకు [illegible] కోటన్నరవరకు [illegible] మూడవభాగము వరకు [illegible] చేనేత పరిశ్రమలు, చేమగ్గము, అవి [illegible] గావున వ్యవసాయము [illegible] రాష్ట్రమునకు [illegible] పోటీలో [illegible] నిరక్షర కుక్షులుగాను, అమాయకులుగాను, వ్యా పారక [illegible] అట్టివారికి [illegible] వెనుకబడిన [illegible] విధానమును నేర్పి రాష్ట్రము [illegible] దినదినాభివృద్ధి గాంచుచున్న పోటీలో నిలువ సమర్థులుగా చేయుటయే యీశాఖయొక్క ప్రధానోద్దేశము

౩. ఈ సంస్థ [illegible] ఉద్దేశములను పూర్తి చేయుటకు ని ర్మింపబడిన సంఘమునందొక యవయవముగా నుండును

ఈ సంఘము గ్రామ ప్రాంతములలో పనిచేయు ప్రద ర్శన సమూహములతోడను, దీనికి కేంద్రస్థానముగ నున్న గృ హపరిశ్రమ విద్యాలయముతోడను, [illegible] విద్యా లయమును, వరంగల్లు జమ్ఖానా కర్మాగారమును [illegible] ప్రత్యేకాలయములతోడను, మరియు [illegible] గృహప రిశ్రమల విక్రయ శాలతో గూడియున్నది ప్రదర్శన సమూ హములు గ్రామములలో అభివృద్ధిగాంచిన వివిధములగు పరి ముట్లను ప్రదర్శించుచుండును గ్రామ కార్మికులు వాని యం దుపయోగించే నవీన పరికరములవాడు విధానమును నేర్పబడుదు మరియు [illegible] పరికరములు, చౌక ధరపైన యతనికి అందిం పబడుచుండును, పలు విధములైన రంగద్దు విధానములు కన్ను లమోయుటనే అద్ది ప్రదర్శించ బడుచుండును మరియు స్థాని క వ్యాపారులు రంగులను వినియోగించు [illegible] రంగులు అ మ్మబడుచుండును, చాలా వృత్తివారిని మరియు [illegible] వి క్రొత్త పద్ధతులపైన తర్ఫీయ్యు [illegible] ప్రదర్శన స మూహములయందు నియమించుటయే యీసంస్థయొక్క ప్రాథమికోద్దేశము అధిక మగ్గములను, డాబీలను సిద్ధపరి చి చాలా కందించుట కూడ, ఈసంస్థయొక్క యుద్దేశము

ఈ సంస్థయందు మంచిరకపు మగ్గములను వాని ఉపక రణములను సిద్ధమొనర్చి చాలీల కందజేయుటకు పరిశోధన జ రుపబడుచున్నది క్రమముగా ప్రజలను ఆకర్షణీయముగా నుం డు నవీనరకపు సరకులను సిద్ధమొనర్ప బడునన్న దృఢమగు ఆశకూడా కలదు.

౪. చేమగ్గపు పరిశ్రమ, మరియు దానికి అనుబంధము లగు, రంగాయింపు, అద్దకము పరిశ్రమములతో ఈ సంస్థ ము ఖ్యసంబంధము కలిగియుండి నప్పటికిని, సాధ్యమైనంత వరకు చిన్న పరిశ్రమల యభివృద్ధి యొనర్చుటయును ప్రజలకు లాభ ప్రదములగు యితర పరిశ్రమల నెలగొల్పుట కూడా యుద్దేశిం పబడి యున్నది కావున ప్రభువులవారు, [illegible], నకిషీ, ఆటవస్తువుల చేయుట నమూచేయుట, [illegible] మొదలగు పరి శ్రమలకు ప్రత్యేకింపబడిన వివిధ భాగములు కూడా కనుగొన గలరు మరియు హైదరాబాదు నుండి [illegible] విదేశముల [illegible] యగుచున్న [illegible] యొక్క వలాభము [illegible] చిన్న వృత్తి పరిశ్రమ యొక్క [illegible] వాటపడియున్నది వరంగల్లులో, పరీక్షార్థము స్థాపించబడిన బడి, జంఖానా పరిశ్రమాలయ ము అచట ఒకప్పుడున్న తదవను [illegible] ప్రస్తుతము [illegible] లను [illegible] జంఖానా పరిశ్రమను పునరుద్ధరించుటయే ము ఖ్యాదర్శముగా గలిపి పనిచేయుచున్నది. మరియు అది విజయ వంతముకాగల శుభసూచకములు కానవచ్చుచున్నవని నేను చెప్పగలను ఈస్టు ఇండియా కాంపెనీ కంపెనీచే చేయబడిన జంఖానాల నమూనాలు నేను చూచెదను

౫. ఈ గృహపరిశ్రమ విద్యాలయ భవన నిర్మాణమున [illegible] రూప్యములు, వాని పరికరములు [illegible] రూప్యములు వ్యయమైనవి మరియు మ హాఘనత వహించినవారు [illegible] తెలంగుదని కూడా నమ్ముచున్నాను ఈసంస్థ [illegible] [illegible] మరియు [illegible] సంవత్సర [illegible] మూడు సంవత్సరం ములలో ఈ వ్యయము [illegible] తగ్గింపబడి వచ్చునని [illegible] గా నమ్ముచున్నాను [illegible] రాష్ట్రమునందలి [illegible] విక్రయశాల [illegible] నంగారెడ్డి మొదలగు గ్రా మ [illegible] హైదరాబాదు [illegible] దేశమున గ్రామపరిశ్రమల ప్రోత్సాహ [illegible] వ్యాపార పరిశ్రామిక శాఖ [illegible]

౬. [illegible] మ॥ [illegible] మ॥ [illegible] కార్యజాలము.

౭. ఇక మహాఘనత వహించిన నారలు సంస్థను తెరిచి మమ్ముల ననుగ్రహించెదరు గాకయని కోరుచున్నాను

కాలమాన నివేదిక

౨౫ వ అమర్దాదు వరకు

ఈ వారమునందు రాష్ట్రమునందు మితముగు వర్షము కురిసినది. సగటున [illegible] ఇంచులకు మించలేదు.

పైరులు

నిజామాబాదు, బీదరు ప్రాంతములందు చెరుకుతోటల పోతము జరుగుచున్నది ఈవారపు వర్షము పునాస పైరుల విత్తింపు మిగుల యభివృద్ధి గావించినది. కొలది భాగములందు మాత్రము భూమి యింకను సిద్ధము చేయబడు చున్నది.

వ్యవసాయపు నిలువ

గుల్బర్గా, పర్భని జిల్లాలలో కొన్ని స్థలముల యందు నీటి యిబ్బంది దాపురించినది. ఆదిలా బాదు, కరీంనగరము, రాయచూరు, నాందేడు, ఉస్మానాబాదు జిల్లాలయందు పశువుల గడ్డికి ఇక్కట్టు కలిగినది. నిజామాబాదు, వరంగల్లు, మహబూబు నగరము, మెదకు, ఉస్మానాబాదు, నాందేడు బీడు ఔరంగాబాదు జిల్లాలయందలి కొన్ని భాగములతో పశువ్యాధి వ్యాపించియున్నది,

ధాన్యవుంగడి

గోధుమలు బియ్యము జొన్నలు చిల్లరధరలు సగటుపైన హాలీ రు ౧ కి ౮॥, ౭½, ౧౮½ శేర్ల చొప్పున వున్నవి. గతవారమునందు వీని ధరలు ౮½, ౭½, ౧౫॥ శేర్ల వరుసగా వుండెను మరియు గతసంవత్సరము ౮, ౭½ మరియు ౨౧ శేర్ల చొప్పున వుండెను.

(౩౦ అమర్దాదువరకు)

ఈ వారమునందు సాధారణమైన వర్షము కురిసినది. రాష్ట్రపు సగటువర్షము 0-85 ఇం చులు మాత్రమే అని తెలియుచున్నది.

పైరులు

నిజామాబాదు మెదకు జిల్లాలయందు కొ న్ని భాగములలో మాత్రము నిలిచియున్నది. పునాసవిత్తింపు సాధారణాభివృద్ధికి లోబడి యు న్నది. నిజామాబాదు జిల్లాయందలి కొన్ని భా గములందు మాత్రము వర్షకాలపు వరిపైరు చే య మొదలిడిరి.

వ్యవసాయపు నిలువ

నాందేడు, నల్లగొండ, ఆదిలాబాదు కరీం నగరము జిల్లాలయందలి కొన్ని భాగములలో తృణక్షామ సూచనలు కాన్పించుచున్నవి. రా యచూరు, గుల్బర్గా, పర్భనీ, ఉస్మానాబాదు జి ల్లాలయందు మంచినీటికి కూడా యిబ్బంది కలు గుచున్నది.

ధాన్యపుధర

గోధుమలు, బియ్యము, జొన్నలు, సగ టున హా ౧ కి క్రమముగా ౮½, ౭½, ౧౫॥ శేర్ల చిల్లరగా అమ్మబడుచున్నవి.

పల్లెటూరి ప్రజల నివేదనము

ఆసఫాబాద

(స్వకీయ విలేఖరి)

శూరుని మరణము

సిరిపురం తాలూకా ఆసఫాబాద జిల్లాలో నొకటి. అచట అయ్యవారు రామయ్య యను నతడు మహా శూరుడు మరియు చాకచక్యుడు వీరికి సిరిపురం తాలూకా వారందరు భయపడువారు ఈతని పెద్దకుమారుని పేరు నరసయ్య, ఈత డుగూడా శూరధీరాగ్రేసరుడనుట యందు సంశయములేదు ఇతడొకనాడు కొందరు నౌకరీల వెంబడించుకొని బోడేపల్లి గ్రామం పటేలుయింటికి పోయెనట అతడు భయపడి పారి పోయెను. అందువ ఇంటిపై రాళ్ళురువ్వి మరలి పోవుచుండ గా నలుగు రయిదుగురు మనుష్యులెవరో ఎదురుగా వచ్చుచుం డిరి వారినిగని వన్నే పట్టుటకు వచ్చుచున్నారని తలంచి తు పాకితో కాల్చెను అందువలన నొకడు మరణించెను మరి యొకనిని జంబియతో పొడిచెను. వానికి గొప్పగాయము తగి లెను తక్కినవారు పారిపోయిరి ఈ నరసయ్య బోడేపల్లి కి సమీపమందున్న సీతనగరం యను గ్రామమునకు బోయి యింటికి పోవలయునని తలంచుచుండగా బోడేపల్లివారు కొందరు జమగూడి వచ్చి సీతనగరంలో నరసయ్యను చంపి రని తెలియుచున్నది కాని పై సంగతుల ముఖ్యకారణముల వివరము లేవియు యిదివరకు తెలియకుండినవి.

ధరలు రూ|| ౧కి

జొన్నలు	బియ్యం మామూలి	మంచివి
శే ౧౮	శే ౭|||	శే ౬|||
గోధుమలు	ఉప్పు	నెయ్యి
శే ౧౭|. ౧౩	శే ౭	శే |||

భువనగిరి

(స్వకీయ విలేఖరి)

భక్తుల కృషి. దాతల ఔదార్యము

ఇచ్చటి సోమేశ్వరాలయము యొక్క పరమ్మతుకై చందాలు విరివిగా వసూలు చేయుటకు భక్తులు చుట్టు ముట్టు గ్రామాములకు భజన యుక్తముగా వెళ్ళుచున్నారు అందు శ్రీ రాజారావుగారును బచ్చు రాజయ్యగారును, పెరికేటి అగ య్యగారును గూడా కేశవులుగారును ముఖ్యులు రెండుమూ డు రోజాలలోనే రు|| ౬౮ రూపాయిలు వసూలు చేసినట్లు తెలియుచున్నది అనాజిపురములోని రెడ్డిమహాశయులు మం చి ఔదార్యము చూపినట్లు తెలియుచున్నది.

గ్రంథాలయము

ఇచటి గ్రంథాలయ కార్యదర్శులును కార్య నిర్వా హక సభ్యులును ప్రశంసనీయమగు కృషిచేసి గ్రంథాలయము ను మంచి యభివృద్ధిలోనికి తెచ్చిరి. కొన్నివందల పుస్తకము లు మంచివెలగలవి కుర్చీలు, మేజాలు, బెంచీలు స్వంత గృ హమును ఈ నిలయమునకు గలవు. నెల ౧కి (౨ రు.) కిరా య వచ్చు యిల్లుగూడ యీ సార్వజనిక విజ్ఞానాంధ్ర భా షానిలయమునకు గలదు.

ఇన్ని యున్నను గ్రామస్థులు గ్రంథాలయముపై తగినశ్ర ద్ధ చూపుటలేదు. సాయంత్రము పత్రికలు చదువుకొనుటకై నను నిలయమునకు రానోపరు. అయినను ప్రజకు పత్రికాప ఠనమునందభిరుచి కలుగవలయునని కార్యదర్శులవారు కొం దరి ముఖ్యుల ఇండ్లకు పత్రికల పంపుచుండిరి. కాని ఇప్పుడు వారు ఉద్యోగముపైన గ్రామాంతరము వెళ్ళుచుండిరి, ఇంక ను వేరొక కార్యదర్శి ఏర్పాటు కాలేదు. గ్రంథాలయము యొక్క భావి అభివృద్ధి కేవలము గ్రామవాసుల అభిమానము పైననే ఆధారపడియున్నది ఇట్టి నీతన భువనగిరిలోని విద్యా భిమానులు అశ్రద్ధ వహించరాదు ఇంతమంది విద్యావంతుల గు చందాదారులుండిగూడ అన్ని విధముల సౌకర్యములు గలి గియున్న గ్రంథాలయమును నడుపుకొనజాలక మూసివేసిరి అను యపకీర్తికి పాల్పడకుందురుగాక యని విద్యాభిమానుల ను గ్రామాభిమానులు నగు ఆంధ్రసోదరుల ప్రార్థించుచు న్నాము

నై|| రా|| రై|| బసు సర్వీసు

జనసామాన్యపు ప్రార్థనల ఫలితముగా, యొకక్రొత్త నగరోపకంఠాగ బస్ సర్వీస్ మొదటి జూలైనుండి ఏర్పాటు చేయునైనది ప్ర౹ దినము హైదరాబాదు, సికింద్రాబాదుల మధ్య. రెండు స్థలములనుండియు ముప్పదారేసి బస్సులకరుదు న వెడలుచుండును బస్సు మార్గమునందు కొన్ని చిన్న మార్పు లు జరుపబడును సికింద్రాబాదునకు పోవుబస్సులు కింగుయొప్ప ర్డు హాస్పటాలు మార్గముగా క్లాకు టవరు వరకును వెళ్లుచు, అ దేరీతిగా మరల తిరిగి వచ్చుచుండును.

రెసిడెన్సిగుండ, అఫ్జల్ గంజు పూలునకు నడుచు బస్సులకు తోడ్పాటుగా, అబిదుసాపునుండి అఫ్జల్ గంజు పూలువరకు నే రుగా, క్రొత్త గనుమ్నంపబడిన క్రొత్తపైన నడుచుటకుగాను అను జ్ఞ వేయబడినది దీ౹౹ గుల్జారుహౌజు, నుండి సికింద్రాబాదు స్టేషనుకు పోవుచుండు బస్సులు ప్రయాణమునకు అనుకూల మే ర్పడును క్రొత్త మార్గము సిద్ధముకాగానే ౧౫ వ జూలైనుం డి ఈ బస్సుల కాలనిర్ణయ మొనర్చుటకు వీలుకలుగునని దృ ఢము గా నమ్మపడుచున్నది.

కాచీగూడ స్టేషనునుండి. జిల్లాలకుపోవ నిచ్చగించు ప్రయాణీకుల యిబ్బందులను తొలగించుటకుగాను కాచీగూడ స్టేషనునుండి నల్లగొండ జిల్లాకు పోవుబస్సులు, అఫ్జల్ గంజు పూలుమార్గముగా, గుల్జారుహౌజు వరకు వెళ్లి తిరిగి మలక్పే ట వరకువచ్చి హాగికమధ్యమున వేచుకొనియుండు ప్రయా ణీకులను హెచ్చు కిరాయలేకనే తీసుకవెళ్లుటకు ఏర్పాటు లొనర్చబడినవి ఇదే విధముగా నల్లగొండనుండి వచ్చుబండ్లు గూడా, మలకపేట అఫ్జల్ గంజుపూలు మార్గముగా, కాచీ గూడ స్టేషనువరకు నడుచుచు ప్రయాణీకులను ఆయాప్రదేశము లందు దింపుచుండును

పైన కనబరచిన మార్పులు ప్రయాణమొనర్చు జనుల కు మిగుల సౌకర్యము లొనగూర్చును. మార్పుచేయబడిన కా లపట్టిక జూలై మాసపు రైల్వే పాకెటు టైముటేబిలులో కాంచవగును

కాశ్మీర మహారాజు గారి నష్ట పరిహారము

ఇదివరలో జమ్ము, కాశ్మీర రాష్ట్రములలో నష్టపడిన రైతుల గృహములకై మహారాజుగారు యీ సంవత్సరపు బడ్జెటులో లక్ష రూపాయలు గ్రాంటు వేసిరి. ఇపుడు మరల ౨౪,౦౦౦లు మిసూప్పరు కౌన్సిల్ లో గృహనిర్మాణమునకై గ్రాంటు వేసిరి పడిపోయిన ౧౦౮ యిండ్లలో ౧౦౫ భవన ముల నిర్మాణమునకై ప్రభుత్వమువారు సహాయ మొనర్చ దలపరి.


గోలకొండ బుక్ డిపో

గ్రంధము	వెల
౧. శక్తికుల నిర్ణయ చంద్రిక	౦-౮-౦
౨. సంఘోద్ధరణము	౦-౨-౦
౩. కమ్మ లు రాజుల మంజరి	౦-౬-౦
౪. గరోపాఖ్యానము	౦-౪-౦
౫. కృష్ణాలహరి	౦-౨-౦
౬. చార్మినార్ (పద్యములుగలది)	[illegible]

మరియు:— వ్యాపారస్థులకు మంచి కమీషను ఇవ్వబడును. పుస్తకములను తెప్పించుకొనుడు.

మేనేజరు గోలకొండబుక్ డిపో

ఆర్సెన్ బజారు హైదరాబాదు దక్కన్





అన్నిటికంటె పురాతన దుకాణము

స్థాపితము 1891

క్రింది సామానులు కొనుటకు మొదలు మాదుకాణమునకు దయచేసి సామానులు పరిశీలించుడు. మావద్ద అన్ని విధములగు హార్మోనియములు, గ్రామఫోనులు, సరియైన ధరలకు అమ్మబడును. ప్రతిభాషయొక్క నూతన రికార్డుల స్టాకు వచ్చియున్నది. ప్రశస్తమగు కృష్ణాఫ్లూటు హార్మోనియము రిజిస్టర్ నం (80) బరు కొఱకు విచారించుడు. పైసామానుల రిపేరీలు కూడా ఇచ్చట చేయబడును.

కాళిదాసు బి. పురోహిత్
ఆథరైజ్డ్ డీలర్ ది గ్రామఫోను కంపెనీ లిమిటెడు
సోల్ ఏజంట్సు కృష్ణాఫ్లూటు హార్మోనియం
రెసిడెన్సీ మేగేటు హైదరాబాదు దక్కన్

స్వదేశీ స్టేషనరీ కావలయునా

అన్ని రకముల స్వదేశీ కాగితములు ... ఇండియా పెన్సిల్లును, ... ఇంకులు, ... మావద్ద దొరకును, వ్యాపారస్థులకు మాపుస్తకములపై ... అచ్చొత్తించి యిచ్చెదము. ... జిల్లాల నుండివచ్చు ఆర్డర్లను జాగ్రత్తగా విచారించెదము ఉత్తరప్రత్యుత్తరములు ఇంగ్లీషులో జరుపవలెను.

ది దక్కన్ కొ ... లి
(మద్రాసు పెన్సిల్సు ఏజంట్లు)
గౌలిగూడ, హైదరాబాదు.

కొలంబియన్ ప్రెస్

మావద్ద కొలంబియా ప్రెస్ విక్రయము నకు సిద్ధముగానున్నది. మంచి స్థితిలో నున్నది. చిన్నముద్రాక్షరాల కుపయోగపడును. వెల మున్నగు వివరములకై దిగువ వారికి వ్రాయుడు.

మేనేజరు
గోలకొండప్రెస్
... బజారు
హైదరాబాదు

డొంగ్రేగారి బాలామృతము

ఉపయోగించుట వలన
బలహీనులు ...
బిడ్డలకు ...
... బుద్ధి ...
...
...

K. T, DON... & Co,
GIRIGA..., ...MBAY

హిందువుల పండుగలు

(గ్రంథకర్త
సురవరము ప్రతాపరెడ్డిగారు బి. ఏ. బి. ఎల్
౩౨౦ పుటలు ౬ చిత్రపటములు
జగద్విఖ్యాతి పండితులగు డాక్టర్ సర్. యస్. రాధాకృష్ణగారు మున్నగువారు
యుపోద్ఘాతము వ్రాసియున్నారు
వెల ౧-౮-౦
మేనేజర్. గోలకొండ పత్రికా కార్యాలయము ... బజారు హైదరాబాదు

తామర తైలము

నకిలు మందులనుచూచి మోసపోకుడు
అమృతాంజనం డిపో వారి

రాజారాణి గుర్తుగల తామరతైలము క్రిమినాశకము లగు చాల మంచి మందులతో తయారుచేయబడి ౪౦ సం॥ నుండి ప్రఖ్యాతి గాంచినది. పెక్కేండ్లనుండియున్న తామర, తీట, పనుగజ్జి, కోళ్ళి, పొడలు మొదలగువానిని రెండేపూతలతో నిర్మూలముచేసి చర్మమును శుభ్రపరచును దీనిని చర్మముపై రాచిన మంట యుండదు. చర్మము నలుపెక్కదు, పుండుపడదు.

డబ్బి ౦-౬-౦ పోస్టుఖర్చులు ప్రత్యేకము. ౧౨-కి ౩-౭-౦

బొంబాయి అమృతాంజనండిపో మద్రాసు

REG No N 45

RegNo.M.2185

గోలకొండ పత్రిక

... బజారు హైదరాబాదు దక్కన్.
సంవత్సరమునకు ...
... ౭-౦-౦
... ౬-౯-౦
విడి పత్రిక ... ౧-౪

... printed ... at the Golkonda power Press, Hyderabad and Editedby K. Balakrishna Reddy